జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## వరంగల్
హనుమకొండ | మహబూబాబాద్ | జయశంకర్ భూపాలపల్లి | ములుగు | జనగాం
బుధవారం 23,ఏప్రిల్ ,2025 www.prajajyothinews.com పేజీలు : 10

## గ్యాస్ పైసలు గాలికేనా..? మహాలక్ష్మి స్కీమ్ పేరుకేనా..?

**- ఆడబిడ్డను మోసం చేస్తున్న రేవంత్ రెడ్డి - మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి**



**భూపాలపల్లి టౌన్, ఏప్రిల్ , 22(ప్రజాజ్యోతి):** గ్యాస్, మహాలక్ష్మి స్కీం పేర్లతో మాయమాటలు చెప్పి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలను మోసం చేశారని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. రజతోత్సవ సభకు ఆహ్వానిస్తూ భూపాలపల్లి పట్టణ అధ్యక్షుడు కటకం జనార్దన్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశం సందర్భంగా ఆయా వార్డులలో గండ్ర వెంకటరమణారెడ్డి బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. 420హామీలు ఇచ్చి ప్రజలను చీట్ చేసి పదవులను అనుభవిస్తున్న కాంగ్రెస్ నాయకులపై చీటింగ్ కేసులు పెట్టాలని అన్నారు. రజతోత్సవ సభకు ప్రజలు రాకుండా ఎన్ని కుట్రలు, కుతంత్రాలు పన్నిన మా సభను ఆపడం.. - 2లో...



## భూ భారతిచట్టంపై - 2025
# అవగాహన సదస్సు

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి**
**జిల్లా కలెక్టర్ శ్రీమతి సత్యశారద**

**చెన్నారావుపేట ఏప్రిల్ , 22(ప్రజాజ్యోతి):** ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి మాట్లాడుతూ ధరణి పేరుతో గత పాలకులు గ్రామాల్లో విచ్చలవిడి చేశారని అన్నారు. వందల ఎకరాలు నిషేధిత జాబితాలో పెట్టి పేద ప్రజలను ఇబ్బందులకు గురిచేశారు. చిన్న చిన్న పేరు మార్పులకు కూడా తహసీల్దార్, ఆర్డీవో లకు అధికారం లేకుండా చేసి జిల్లా కలెక్టర్ వద్ద అధికారాలను కేంద్రీకృతం చేసి సమస్యలను మరింత క్లిష్టతరం చేశారు. భూ భారతి చట్టం ద్వారా అధికారాలను తహసీల్దార్, ఆర్డీవో లకు అధికారాలను అప్పగించారు. పెండింగ్ లో ఉన్న సాధాబైనామా లను క్లియర్ చేయాలని భూ భారతి చట్టంలో పేర్కొన్నాం. భూ భారతి చట్టం ద్వారా వారసత్వ హక్కుల్ని దరఖాస్తులను నెల రోజులలో పూర్తి చేయాలని చట్టంలో చేర్చాం. ధరణి పేరుతో గ్రామాల్లో భూ రికార్డులు లేకుండా చేశారు. భూ భారతి చట్టం ద్వారా భూముల రికార్డులను నిర్వహించడం ద్వారా ఎవరైనా ప్రభుత్వ భూములకు అక్రమంగా పట్టాలు పొందితే వాటిని రద్దు చేసే అధికారం భూ భారతి చట్టంలో పొందుపరిచామని అన్నారు.

వివరాలు 2లో...



## రానున్న మేడారం మహాజాతరకు
# శాశ్వత పనులు



- భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగాకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి
- ఫీల్డ్ విజిట్ చేసి ప్రతిపాదనలు సమర్పించాలి
- మహామేడారం జాతరకు 145 కోట్ల రూపాయలతో పనులు
- పంచాయతీరాజ్,స్త్రీ,శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క

**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):** వచ్చే సంవత్సరం ఫిబ్రవరి మాసంలో జరిగే మేడారం మహాజాతరకు వచ్చే భక్తుల సౌకర్యార్థం చేపట్టే పనులు శాశ్వతంగా నిలిచేలా పనులు పూర్తి చేయాలని, అన్నిశాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి,స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. మేడారం మహా జాతరకు ఏర్పాట్ల కోసం రాష్ట్రప్రభుత్వం రూ. 145కోట్లరూపాయలు కేటాయించిందని తెలిపారు. మంగళవారం ములుగు కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో ములుగు జిల్లా కలెక్టర్ దివాకర అధ్యక్షతన 2026 సంవత్సరంలో జరగనున్న మేడారం మహాజాతరను పురస్కరించుకొని అన్ని శాఖల అధికారుల తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు శాఖల అధికారులు చేపట్టనున్న పనులను మంత్రికి వివరించారు. అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ.. గతంలో లాగా జాతరకు రెండు నెలల ముందు పనులు ప్రారంభించి హడావుడిగా పనులు పూర్తిచేయకుండా కనీసం 6 నెలల సమయం తీసుకుని పూర్తి నాణ్యత పనులు ముగించాలని సూచించారు. వచ్చే ఏడాది మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతరతో పాటు గోదావరి పుష్కరాలు నిర్వహించడం జరుగుతుందని ,రెండు పెద్ద పండుగలను పురస్కరించుకొని అన్ని శాఖల అధికారులు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. కుంభమేళా తరహాలో జరుగుతున్న మేడారం సమ్మక్క సారలమ్మ జాతరను విజయవంతం చేయడానికి కృషిచేయాలని, గత మేడారం మహాజాతర సందర్భంగా మిగిలి ఉన్న 50 కోట్ల రూపాయలను రానున్న మహాజాతరకు వినియోగిస్తామని అన్నారు.

వివరాలు 2లో...

## సివిల్స్ లో మెరిసిన ఆత్మకూరు మండలం నీరుకుళ్ళ గ్రామవాసి..



**ఆత్మకూరు, ఏప్రిల్ 22 (ప్రజాజ్యోతి):** సివిల్స్ లో హనుమకొండ జిల్లా, ఆత్మకూరు మండలం, నీరుకుళ్ళ గ్రామ వాసి ర్యాంక్ సాధించాడు. యూపీఎస్సీ ఫలితాల్లో హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం నీరుకుళ్ళ గ్రామానికి చెందిన 'పోతరాజు హరిప్రసాద్' 255 వ ర్యాంక్ సాధించాడు. యూపీఎస్సీ-2024 సివిల్ సర్వీసెస్ పరీక్షా ఫలితాలను యూపీఎస్సీ మంగళవారం విడుదల చేసింది. ఆ ఫలితాలలో జాతీయ స్థాయిలో 255 వ ర్యాంకు తో పోతరాజు హరి ప్రసాద్ మెరిసాడు. తండ్రి పోతరాజు కిషన్ ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా నల్లబెల్లి మండలం నందిగామ లో విధులు నిర్వర్తిస్తుండగా.. తల్లి విజయ గృహిణి. కొన్ని రోజుల క్రితం వీరు హనుమకొండ లో నివాసం ఉంటున్నారు.

వివరాలు 2లో...

## సివిల్స్ లో మెరిసిన వరంగల్ కు చెందిన 'సాయి శివాని'

**- యూపీఎస్సీ ఫలితాల్లో 11వ ర్యాంక్ సాధించిన సాయి శివాని**




**వరంగల్ సిటీ, ఏప్రిల్ 22 (ప్రజాజ్యోతి):** యూపీఎస్సీ-2024 సివిల్ సర్వీసెస్ పరీక్షా ఫలితాల్లో వరంగల్ నగరంలోని శివనగర్ ప్రాంతానికి చెందిన ఇట్టబోయిన సాయి శివాని జాతీయ స్థాయిలో 11వ ర్యాంక్ సాధించి సత్తా చాటింది. ఇట్టబోయిన రాజ్ కుమార్ - రజితల ప్రథమ పుత్రిక ఇట్టబోయిన సాయిశివాని జాతీయస్థాయిలో టాప్ 11వ ర్యాంకు సాధించి అందరికీ గర్వకారణంగా నిలిచింది. జాతీయ స్థాయి ర్యాంక్ సాధించడం.. - 2లో...

## గ్యాస్ పైసలు గాలికేనా..? మహాలక్ష్మి స్కీమ్ పేరుకేనా..?

ఎవరితరం కాదని ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గంలోని ప్రజలు టిఆర్ఎస్ మీద అభిమానంతో తమ సొంత వాహనాలలో రజదోత్సవ సభకు వస్తామని భరోసా కల్పిస్తున్నారని పేర్కొన్నారు. ఈ సభ ద్వారా 10 లక్షల మంది ఒక్కసారి పిడికిలి బిగించి జై కేసీఆర్ అంటే రేవంత్ రెడ్డి గొంతు తడి ఆరిపోవాలని హెచ్చరించారు. ఏప్రిల్ 27న జరిగే రజతోత్సవ సభకు అధిక సంఖ్యలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని మహాసభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## భూ భారతి చట్టం -2025పై అవగాహన సదస్సు.

**చెన్నారావుపేట ఏప్రిల్ , 22(ప్రజాజ్యోతి):** ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి మాట్లాడుతూ ధరణి పేరుతో గత పాలకులు గ్రామాల్లో విచ్చలవిడి చేశారని అన్నారు. వందల ఎకరాలు నిషేధిత జాబితాలో పెట్టి పేద ప్రజలను ఇబ్బందులకు గురిచేశారు. చిన్న చిన్న పేరు మార్పులకు కూడా తహసీల్దార్, ఆర్డీవో లకు అధికారం లేకుండా చేసి జిల్లా కలెక్టర్ వద్ద అధికారాలను కేంద్రీకృతం చేసి సమస్యలను మరింత క్లిష్టతరం చేశారు. భూ భారతి చట్టం ద్వారా అధికారాలను తహసీల్దార్, ఆర్డీవో లకు అధికారాలను అప్పగించారు. పెండింగ్ లో ఉన్న సాధాబైనామా లను క్లియర్ చేయాలని భూ భారతి చట్టంలో పేర్కొన్నాం. భూ భారతి చట్టం ద్వారా వారసత్వ హక్కుల్ని దరఖాస్తులను నెల రోజులలో పూర్తి చేయాలని చట్టంలో చేర్చాం. ధరణి పేరుతో గ్రామాల్లో భూ రికార్డులు లేకుండా చేశారు. భూ భారతి చట్టం ద్వారా భూముల రికార్డులను నిర్వహించడం ద్వారా ఎవరైనా ప్రభుత్వ భూములకు అక్రమంగా పట్టాలు పొందితే వాటిని రద్దు చేసే అధికారం భూ భారతి చట్టంలో పొందుపరిచామని అన్నారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి ఆర్డీవో ఉమారాణి ఎంఆర్వో ఫణి కుమార్ నర్సంపేట మార్కెట్ ఛైర్మెన్ పాలాయి శ్రీనివాస్ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ జిల్లా కార్యదర్శి మోగిలి వెంకట్ రెడ్డి మాజీ ఎంపీపీ కేతిడి వీరా రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్ మండల ఉపాధ్యక్షుడు నన్నెబొయిన రమేష్ యాదవ్ మండల ప్రధాన కార్యదర్శి మంచాల సదయ్య వర్కింగ్ ప్రెసిడెంట్ లు సిద్దేన రమేష్ తప్పేట రమేష్ మహిళ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షరాలు కర్నాటి పార్వతమ్మ మహిళ కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు బండి పద్మ మహిళ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాజీ సర్పంచ్ తూటి పావని జిల్లా మహిళ కాంగ్రెస్ కార్యదర్శి మాజీ ఎంపీటీసీ రమ బాయ్ ఆవుల రాములు యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్ యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు రూపిక శ్రావణ్ కుమార్ నాయకులు బొంత శ్రీను కుండే కుమారస్వామి ఆయా గ్రామాల కాంగ్రెస్ అధ్యక్షులు మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు తదితర నాయకులు మహిళలు అధికారులు రైతులు పాల్గొన్నారు.

## సివిల్స్ లో మెరిసిన ఆత్మకూరు మండలం నీరుకుళ్ళ గ్రామవాసి..




ఇతని ప్రాథమిక విద్య ఆర్యభట్ట పాఠశాలలో, ఇంటర్ నారాయణ కాలేజీ లో పూర్తి చేశాడు. బిటెక్ అనంతరం కొంత కాలం జపాన్ లో ఉద్యోగం చేసి సివిల్స్ పై శ్రద్ధ పెట్టి మూడవ అటెంప్టులో ర్యాంకు సాధించాడు. దీనితో మూడు గ్రామాల ప్రజలు ఆనందోత్సవాలలో మునిగి తేలుతున్నారు. జాతీయ స్థాయి ర్యాంక్ సాధించడం పట్ల కుటుంబ సభ్యులు, బంధువులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇన్నాళ్ల శ్రమకు తగిన ఫలితం దక్కిందని తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.

**ం నీరుకుళ్ళ గ్రామంలో సివిల్స్ 11వ ర్యాంక్, 255 వ ర్యాంక్ సంబురాలు..**

నీరుకుళ్ళ గ్రామంలో యూపీఎస్సీ ఫలితాలతో సివిల్స్ ర్యాంకులు సాధించిన కుటుంబాల్లో సంబరాలు అంబరానంటాయి. నీరుకుళ్ళ గ్రామం జాతీయ స్థాయిలో 11వ ర్యాంకు సాధించిన సాయిశివాని అమ్మమ్మ గారి ఊరు కావటంతో వారి కుటుంబ సభ్యులు, బంధువులు సంబురాలు జరుపుకున్నారు. 255 వ ర్యాంక్ సాధించిన పోతురాజు హరిప్రసాద్ స్వగ్రామం నీరుకుల కావడంతో వారి కుటుంబ సభ్యులు, బంధువులు హర్షం వ్యక్తం చేస్తూ, సంబురాలు జరుపుకున్నారు. వీరిద్దరూ సాధించిన ర్యాంకులతో నీరుకుళ్ళ, పెంచికలపేట, కేశవపూర్ గ్రామాల్లో ప్రజలు అభినందించారు. కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

# రానున్న మేడారం మహా జాతరకు శాశ్వత పనులు చేయాలి

**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):** వచ్చే సంవత్సరం ఫిబ్రవరి మాసంలో జరిగే మేడారం మహాజాతరకు వచ్చే భక్తుల సౌకర్యార్థం చేపట్టే పనులు శాశ్వతంగా నిలిచేలా పనులు పూర్తి చేయాలని, అన్నిశాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని పంచాయతీ రాజ్,గ్రామీణాభివృద్ధి,స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. మేడారం మహా జాతరకు ఏర్పాట్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.145 కోట్ల రూపాయలు కేటాయించిందని తెలిపారు. మంగళవారం ములుగు కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో ములుగు జిల్లా కలెక్టర్ దివాకర అధ్యక్షతన 2026 సంవత్సరంలో జరగనున్న మేడారం మహాజాతరను పురస్కరించుకొని అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు శాఖల అధికారులు చేపట్టనున్న పనులను మంత్రికి వివరించారు. అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ.. గతంలో లాగా జాతరకు రెండు నెలల ముందు పనులు ప్రారంభించి హడావుడిగా పనులు పూర్తిచేయకుండా కనీసం 6 నెలల సమయం తీసుకుని పూర్తి నాణ్యత పనులు ముగించాలని సూచించారు. వచ్చే ఏడాది మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతరతో పాటు గోదావరి పుష్కరాలు నిర్వహించడం జరుగుతుందని,రెండు పెద్ద పండుగలను పురస్కరించుకొని అన్ని శాఖల అధికారులు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. కుంభమేళా తరహాలో జరుగుతున్న మేడారం సమ్మక్క సారలమ్మ జాతరను విజయవంతం చేయడానికి కృషిచేయాలని, గత మేడారం మహాజాతర సందర్భంగా మిగిలి ఉన్న 50 కోట్ల రూపాయలను రానున్న మహాజాతరకు వినియోగిస్తా మని అన్నారు. గద్దెల పరిసర ప్రాంతాలను సుందర ంగా తీర్చిదిద్దడమే కాకుండా జంపన్నవాగుపై రూ.5 కోట్లతో పెద్దలు,పిల్లలు సేద తీర్చుకోడానికి వీలుగా ఏర్పాట్లు చేయాలని, ప్రణాళికబద్ధంగా శాశ్వత పనులు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. భక్తులకు అవసరమయ్యే పనులను ముందుగానే గుర్తించి సంబంధిత అధికారులు అంచనాలు తయారు చేయాలని,మహాజాతర సందర్భంగా రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించాలని అన్నారు. జాతర సందర్భంగా త్రాగు నీటి సమస్య,మరుగుదొడ్ల సమస్య ఏర్పడకుండా చర్యలు తీసుకోవడంతో పాటు నిరంతరం పరిసరాలను పరిశుభ్రంగా ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. గత మేడారం జాతరలో జరిగిన ఇబ్బందులను సిసి కెమెరాల పుటేజీల చూసి తద్వారా మేడారంలో ఏర్పాటు చేసే పనులను గుర్తించాలని, జాతరసందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా పోలీసు యంత్రాంగం ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర మాట్లాడుతూ..గతంలో జరిగిన మేడారం మహా జాతర సందర్భంగా పని చేసిన అధికారులు ఇప్పటికీ ములుగు జిల్లాలో పనిచేస్తున్నారని,వారి అనుభవాలను పరిగణలోకి తీసుకొని రానున్న మహా జాతరను విజయవంతంగా పూర్తిచేస్తామని అన్నారు. పలుశాఖల ద్వారా చేపట్టనున్న పనులను గుర్తించి అంచనాలను తయారుచేస్తామని,గతంలో జరిగిన ఇబ్బందులు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఐటిడిఏ పిఓ చిత్రామిశ్రా, జిల్లా అదనపు కలెక్టర్లు మహేందర్ జీ,సంపత్ రావు, ములుగు డిఎస్పీ రవీందర్, ఆర్డీఓ వెంకటేష్,గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్,ఎఫ్డీఓ,పలుశాఖల అధికారులు పాల్గొన్నారు.

# సివిల్స్ లో మెరిసిన వరంగల్ కు చెందిన 'సాయి శివాని'

**వరంగల్ సిటీ, ఏప్రిల్ 22 (ప్రజాజ్యోతి):**

యూపీఎస్సీ-2024 సివిల్ సర్వీసెస్ పరీక్షా ఫలితాల్లో వరంగల్ నగరంలోని శివనగర్ ప్రాంతానికి చెందిన ఇట్టబోయిన సాయి శివాని జాతీయ స్థాయిలో 11వ ర్యాంక్ సాధించి సత్తా చాటింది. ఇట్టబోయిన రాజ్ కుమార్ - రజితల ప్రథమ పుత్రిక ఇట్టబోయిన సాయిశివాని జాతీయస్థాయిలో టాప్ 11వ ర్యాంకు సాధించి అందరికీ గర్వకారణంగా నిలిచింది. జాతీయ స్థాయి ర్యాంక్ సాధించడం పట్ల కుటుంబ సభ్యులు, బంధువులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇన్నాళ్ల శ్రమకు తగిన ఫలితం దక్కిందని, తమ కూతురు కలెక్టర్ కాబోతుందంటూ తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వంలోని వివిధ శాఖల్లో మొత్తం 1056 ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్ తదితర పోస్టుల భర్తీకి గత ఏడాది ఫిబ్రవరిలో నోటిఫికేషన్ విడుదలైంది. జూన్ 16న ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహించారు. అందులో అర్హత సాధించిన వారికి సెప్టెంబర్ 20 నుంచి 29వ వరకు మెయిన్స్ పరీక్షలు నిర్వహించారు. మెయిన్స్ లో ర్యాంకుల ఆధారంగా వారికి జనవరి 7 నుంచి ఏప్రిల్ 17 వరకు దశల వారీగా పర్సనల్ ఇంటర్వ్యూలు చేశారు. ఇవాళ తుది ఫలితాలను ప్రకటించారు. మొత్తం 1,009 మందిని యూపీఎస్సీ ఎంపిక చేయగా జనరల్ కేటగిరీలో 335 మంది, ఈడబ్ల్యూఎస్ నుంచి 109 మంది, ఓబీసీ నుంచి 318 మంది, ఎస్సీ కేటగిరీలో 160 మంది, ఎస్టీ కేటగిరీ నుంచి 87 మంది చొప్పున ఉన్నారు.

# ఏప్రిల్ 27న జరిగే గులాబీ పండుగను విజయవంతం చేయండి

**- జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్..**
**- మాజీ మంత్రివర్యులు మాజీ ఉప ముఖ్యమంత్రి మహమ్మద్ అలీ.. తలసాని శ్రీనివాస్ యాదవ్..**
**ఎమ్మెల్యే ముఠా గోపాల్**
**- ఎమ్మెల్సీలు పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి.. తక్కల్లపల్లి రవీందర్ రావు మాజీ శాసనసభ్యులు ఓడితల సతీష్ కుమార్..**
**- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గ్యదారి బాలమల్లు నాగుర్ల వెంకన్న..**
**- వాసు దేవ రెడ్డి శోభన్ బాబు వై సతీష్ రెడ్డి రాకేష్ రెడ్డి..**
**- రాష్ట్ర నాయకులు బీరవెల్లి భరత్ కుమార్..**
**- వరంగల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చింతం సదానందం కిషన్ రావు..**



**ఎల్కతుర్తి ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి)**

ఎల్కతుర్తి మండల కేంద్రంలోని చింతలపల్లి వద్ద ఈనెల 27న జరగబోయే భారీ బహిరంగ సభ పనులను పరిశీలించిన అనంతరం మీడియా సమావేశంలో మహమ్మద్ అలీ మాట్లాడుతూ. మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఉన్న పదకాలకు పంగనామం పెట్టి కొత్త హామీలకు ఎగనామం పెట్టి ప్రజా పాలన పేరుతో మభ్యపెడుతూ రాష్ట్రాన్ని ఆగం చేస్తుందన్నారు అనంతరం మాజీ మంత్రివర్యులు తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ. సభ కోసం అన్ని రకాల వసతులు ఏర్పాటు చేస్తున్నాం గ్రేటర్ హైదరాబాద్ నుండి 50 వేల మంది ప్రజలతో సభ ప్రాంగణానికి ఈనెల 27న సాయంత్రం మూడు గంటలకు చేరుకుంటామన్నారు కేసీఆర్ గారు ఒక్కరుగా ఉద్యమ నాయకుడిగా ముందుండి సబ్బండ వర్గాల ప్రజలతో మమేకమై ఉద్యమాన్ని భుజాన ఎత్తుకొని తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణాలు సైతం లెక్క చేయకుండా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారన్నారు అనేకమంది తెలంగాణ కోసం అమరులయ్యారు అని అన్నారు 10 సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపి దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దారని అన్నారు అనంతరం ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ మాట్లాడుతూ కాంగ్రెస్ ను గెలిపిస్తే అభివృద్ధి ఆగిపోయింది రైతుబంధు రైతు బీమా కల్యాణ లక్ష్మి లాంటి పథకాలు మరుగున పడిపోయాయి ఏది సంపూర్ణంగా అమలు చేయలేకపోతున్నారు మళ్లీ రాబోయేది బిఆర్ఎస్ పార్టీ అని అన్నారు అనంతరం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం పైన వ్యతిరేకంగా ఉన్న ప్రజలు సభకు భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేసేందుకు సిద్ధంగ ఉన్నారు కాంగ్రెస్ హామీలు ఇచ్చుడు వరకే కానీ నిలబెట్టుకోవడంలో విఫలమైందని అన్నారు సభా పనులు వేగంగా జరుగుతున్నాయి సభ కోసం వచ్చే కార్యకర్తలకు అన్ని రకాల సదుపాయాలు చేస్తున్నట్లు తెలిపారు ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ పోస్టర్ ఆవిష్కరణ చేశారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పిట్టల మహేందర్ సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్ వైస్ చైర్మన్ మునిగడప శేషగిరి, మండల సీనియర్ నాయకులు తంగేడ మహేందర్,యేల్తూరి స్వామి,తంగేడ నగేష్, పోరెడ్డి రవీందర్ రెడ్డి, కడారి రాజు, గోల్లే మహేందర్, గుండేటి సతీష్ నేత, కొమ్మిడి మహిపాల్ రెడ్డి, గోడిశాల వినయ్ గౌడ్,జూపాక జడ్సన్, సాతూరి శంకర్, మదార్,గోడిశాల విక్రమ్ గౌడ్, పెండ్యాల సుదర్శన్, దుగ్యాని సమ్మయ్య, సాతూరి చంద్రమౌళి, వేముల శ్రీనివాస్,కోరే రాజ్ కుమార్,దేవేందర్ రావు, బాబురావు,డుకిరే రాజేశ్వర్ రావు,శివాజీ, సతీష్,హింగే రాజేశ్వరరావు, హింగే భాస్కర్, అంబాల రాజ్ కుమార్,శ్రీకాంత్ యాదవ్, చిట్టి గౌడ్, ఉట్కూరి కార్తీక్, భగవాన్ గౌడ్,నవీన్ రావు,వంగ సతీష్, కిరణ్ గౌడ్,కొంగ ప్రవీణ్, డెంగు రమేష్, బొంకురి కార్తీక్,నవీన్, సందెల నరేష్,అనిల్, మురళి,తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ రజతోత్సవ సభకు భారీగా తరలి వెళ్దాం విజయవంతం చేద్దాం

-మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు



రాయపర్తి, ఏప్రిల్ , 22(ప్రజాజ్యోతి): ఈ నెల 27న వరంగల్ జిల్లా ఎలకతుర్తిలో బీఆర్ఎస్ రజతోత్సవ భారీ బహిరంగ సభకు లక్షలాదిగా తరలి వెళ్దాం. 25 ఏళ్ల గులాబీ పండుగను విజయవంతం చేద్దాం అని మాజీమంత్రి పాలకుర్తి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు .మంగళవారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ కార్యాలయంలో జన సమీకరణ కోసం ముఖ్య నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశానికి మండల పార్టీ అధ్యక్షులు నరసింహా నాయక్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా దయాకర్ రావు విచ్చేసి మాట్లాడుతు రజతోత్సవ సభకి మండలంలోని 41 గ్రామాల నుండి బిఆర్ఎస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ సత్తా చూపాలని ఆయన అన్నారు. పార్టీ ముఖ్య నాయకులు, మాజీ జెడ్పిటిసి రంగు కుమార్ గౌడ్ , మాజీ ఎంపీపీ అనిమిరెడ్డి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూసమదు, చందు రాము, కొండూరు మాజీ సర్పంచ్ కర్ర రవీందర్ రెడ్డి, లేతాకుల రంగారెడ్డి పాల్గొన్నారు.

## అంగన్‌వాడీల్లో పోషణ సంబరాలు



కొడకండ్ల రూరల్, ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి) : మండలంలోని పెద్దబాయి తండా గ్రామంలో ఉన్న అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్షం, ఈసీసీఈ డే, మరియు గ్రాడ్యుయేషన్ డేలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అంగన్వాడి సూపర్వైజర్ ఝాన్సీ రాణి, స్కూల్ హెచ్ఎం రమేష్, కార్యదర్శి రమేష్, డాక్టర్ రేవతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఝాన్సీ రాణి మాట్లాడుతూ.. పిల్లల పోషణ గురించి అవగాహన, బాల్య విద్యా మరియు సంరక్షణ గురించి అవగాహన కల్పించమని అన్నారు.పిల్లలకు సర్టిఫికెట్లు బహుమతులు ఇవ్వడం మరియు తల్లిదండ్రులకు పిల్లల అభివృద్ధి గురించి వివరించడం జరిగిందని ఝాన్సీ రాణి అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ఉపేంద్ర ,సునీత ,వినోద, రజిత, ఆయాలు, ఏఎన్ఎం విజయ, శోభ, తో పాటు పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు. 17

## ఇంటర్ ఫలితాలలో ఏవివి విద్యార్థుల ప్రతిభ



వరంగల్ సిటీ, ఏప్రిల్ 22 (ప్రజాజ్యోతి): నగరంలోని ఏవివి జూనియర్ కళాశాల విద్యార్థులు మంగళవారం వెలువడిన ఇంటర్మీడియట్ ఫలితాలలో ప్రతిభ కనబరిచారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీ విద్యార్థి క్రాంతి 470 మార్కులకు గాను 462 మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించాడు. కళాశాల కార్యదర్శి డాక్టర్ చందా విజయ్ కుమార్, శాశ్వత సభ్యులు చందా శ్రీకాంత్, ప్రిన్సిపాల్ డాక్టర్ భుజేందర్‌రెడ్డి, అధ్యాపకులు సంజీవ, డా. బరుపాటి గోపి, కొడిమ్యాల శ్రీనివాసరావు తదితర అధ్యాపక బృందం క్రాంతిని అభినందించి మున్ముందు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు. 22

# మంత్రి సీతక్కను కలిసిన టిఎన్జీఓస్ యూనియన్ నాయకులు

-అంగన్ వాడీ టీచర్స్ హెల్పర్స్ సమస్యలు పరిష్కరించాలని వినతి

-సానుకూలంగా స్పందించిన మంత్రి సీతక్క



ములుగు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ , 22(ప్రజాజ్యోతి): టిఎన్జీఓస్ యూనియన్ ములుగు జిల్లా అధ్యక్షుడు పోలు రాజు ఆధ్వర్యంలో మంత్రి ధనసరి అనసూయ సీతక్కను ములుగు క్యాంప్ ఆఫీస్ లో కలిసి టిఎన్జీఓస్ యూనియన్ డైరీ అందజేయడం జరిగింది. అదేవిధంగా అంగన్ వాడీ టీచర్లు ఎదుర్కొంటున్న అన్ని సమస్యలను పరిష్కరించాలని,మే నెలలో వేసవి సెలవులు మంజూరు చేస్తూ సర్కులర్ జారీ చేయాలని,టిహెచ్ఆర్ అమలు చేయాలని మంత్రి సీతక్కకు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి సీతక్క సానుకూలంగా స్పందించి తప్పకుండా అమలు చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీఓస్ యూనియన్ ములుగు జిల్లా కార్యదర్శి మేడి చైతన్య, ఉపాధ్యక్షురాలు గద్దం రమా దేవి,జాయింట్ సెక్రెటరీ వి. ఉదయ్ కుమార్ రెడ్డి, పబ్లిసిటీ సెక్రెటరీ ఎం.వరం సింగ్, అంగన్ వాడీ యూనియన్ ములుగు జిల్లా అధ్యక్షురాలు ఎనగందుల సునీత, కార్యదర్శి పుట్ట దేవిక,దేవకి, రోజారాణి పాల్గొన్నారు.

## వెంకటాపురం గ్రామంలో ఘనంగా "జై బాపు..జై భీమ్..జై సంవిదాన్" కార్యక్రమం..!

- రాజ్యాంగాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత..

- మండల ఇంచార్జి యాకుబ్ అధ్యక్షులు మాధవరెడ్డి

సంగెం,ఏప్రిల్ , 22 (ప్రజాజ్యోతి): భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలను అనుగుణంగా రాహుల్ గాంధీ జోడో యాత్రను స్ఫూర్తిగా తీసుకొని గ్రామగ్రామాన పాదయాత్ర ర్యాలీలు నిర్వహిస్తున్నామని మండల ఇంచార్జి యాకుబ్,మండల అధ్యక్షులు మాదవరెడ్డి అన్నారు.మంగళవారం రోజున మండలంలోని వెంకటాపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు తాళ్లపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ జూడో యాత్ర స్ఫూర్తితో జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా సంగెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చొల్లేటి మాధవరెడ్డి మండల ఇంచార్జ్ మసాని యాకూబ్ హాజరై మాట్లాడుతూ...కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చే కుట్ర చేస్తుందని,జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ ప్రతి ఒక్క పౌరుడు భారత రాజ్యాంగాన్ని కాపాడి సత్యం అహింస భావాలను పాటిస్తూ మహాత్మా గాంధీ అంబేద్కర్ ఆలోచన విధానాన్ని అనుసరించి సమ





సమాజ నిర్మాణం కోసం పాటుపడాలని అందరిచే ప్రతిజ్ఞ చేశారు.ప్రతి గ్రామానికి,ప్రతి వీధికి,ప్రతి ఇంటికి వెళ్లి రాజ్యాంగానికి జరుగుతున్న ప్రమాదాన్ని వివరిస్తున్నామన్నారు.బిజెపి ప్రభుత్వం చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టాలని కాంగ్రెస్ పార్టీ నాయకులకు పిలుపునిచ్చారు.అహింసా పద్ధతిలో పోరాటం చేస్తూ ప్రపంచానికి ఆదర్శంగా నిలిచి స్వాతంత్రం సిద్ధింపచేసిన మహాత్మా గాంధీతో పాటు ప్రజల స్వేచ్ఛ సమానత్వం కోసం రాజ్యాంగం రచించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లను బిజెపి%ఆర్ఎస్ఎస్ అవమాన పరచడాన్నీ కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.మహనీయుల ఆశయాలను కాపాడటంతో పాటు ప్రజలకు స్వేచ్ఛను ప్రసాదించిన రాజ్యాంగాన్ని పరిరక్షించడానికి కాంగ్రెస్ అగ్రనేత లోకసభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో పార్లమెంటులో నిరసన తెలిపారని అన్నారు. దేశవ్యాప్తంగా ఏఐసిసి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ తీరును ప్రజల ముందుకే తీసుకెళ్ళే ప్రయ త్నం చేసిందన్నారు .రాజ్యాంగాన్ని రచించి ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా అందరికీ సమాన హక్కులు కల్పించిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలను అనుగుణంగా రాహుల్ గాంధీ జోడోయాత్రను స్ఫూర్తిగా తీసుకొని గ్రామ గ్రామాన పాదయాత్ర ర్యాలీలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మెట్టుపల్లి రమేష్,మార్కెట్ డైరెక్టర్ నాగరాజు,మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బిక్కిరెడ్డి సంధ్య,సమన్వయ కమిటీ సభ్యులు విలాసాగర్ వెంకటేశ్వర్లు,కాగితాల జగన్నాధచారి, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు ఎండి పాషా,బీసీ సెల్ అధ్యక్షులు గోపాతి రవి,కిసాన్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు చంద్రశేఖర్,ఎర్రోళ్ల సుదర్శన్ నేల ఉమేష్, సారంగం,చంద్రమౌళి, ప్రభాకర్‌విన్నారెడ్డి, మండల నాయకులు వివిధ గ్రామాల నాయకులు మహిళలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పంటకు గిట్టుబాటు ధర అందించడమే ప్రభుత్వ లక్ష్యం



చిట్యాలఏప్రిల్ , 22(ప్రజాజ్యోతి): రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించి రైతును రాజు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక వ్యవసాయ మార్కెట్, నవ పేట గ్రామంలో ఏర్పాటు చేసిన వారి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు గిట్టుబాటు ధర కల్పించడం కోసం 500 బోనస్ కూడా కల్పిస్తున్నామని అన్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించాలని రైతులకు సూచించారు. దళారులను నమ్మి మోసపోవద్దని ప్రభుత్వం గ్రేడ్ ఏ రకానికి 2320/- రూపాయలను సాధారణ రకానికి 2300 రూ చెల్లిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి సత్యనారాయణ, మార్కెట్ సెక్రటరీ కనక శేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి మధువంశీకృష్ణ, మండల పార్టీ అధ్యక్షులు గుట్ల తిరుపతి అధికార ప్రతినిధి దొడ్డికిష్టయ్య టౌన్ అధ్యక్ష బుర్ర లక్ష్మణ్ గౌడ్ యూత్ అధ్యక్షులు అల్లం కొండ కుమార్ మాజీ ఎంపీటీసీ సిద్ధపేట అనిల్ కనిరెడ్డి సాయి సుధా రత్నాకర్ రెడ్డి చిలకల రాయకంలో బుర్ర శ్రీనివాస్ గంగాధర్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్షం కార్యక్రమం నిర్వహణ



జనగామ (కొడకండ్ల) :ఏప్రిల్ , 22(ప్రజాజ్యోతి): ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే పోషణ పక్షం కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండలంలోని రామవరం గ్రామంలోని 4వ అంగన్వాడీ కేంద్రంలో హ్యాండ్ వాష్ ప్రతిజ్ఞ, చిరుధాన్యాలపై అవగాహన, ఈసీసీ డే ప్రోగ్రాం లో పిల్లలకు ఆటపాటలతో మంచి ఆహారం తో పాటు మంచి నైపుణ్యత విద్య ప్రాముఖ్యతను వివరించడం జరుగింది ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ బాల్నే రేణుకాదేవి, పిల్లల తల్లులు, పాల్గొన్నారు.

# దళితులకు ఇచ్చిన ప్రభుత్వ అసైన్డ్ భూముల అన్యాక్రాంతాన్ని అరికట్టాలి

**-అరూరి కుమార్ కెవిపిఎస్ వరంగల్ జిల్లా కార్యదర్శి**




**చెన్నారావుపేట ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి)**

చెన్నారావుపేట మండల కేంద్రంలో కెవిపిఎస్ (కుల వివక్ష వ్యతిరేక పోరాటం సంఘం) ఆధ్వర్యంలో దళితుల జరుగుతున్న కుల వివక్ష అంటరానితనం దళితుల భూములు ఇండ్లు ఇళ్ల స్థలాల సమస్యలపై సర్వే నిర్వహించడం జరిగింది చెన్నారావుపేట మండల కేంద్రంలోని నెంబర్ వన్ కాలనీ మరియు ఇతర దళిత ప్రాంతాలలో నిర్వహించిన సర్వేలో కెవిపిఎస్ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి అరూరి కుమార్ పాల్గొని మాట్లాడుతూ చిన్నరావుపేటలో దళితులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని ప్రధానంగా 1971లో దళితులకు కలెక్టివ్ ఫార్మింగ్ సొసైటీ పేరుతో అప్పటి జిల్లా కలెక్టర్ దళిత కుటుంబానికి నాలుగు ఎకరాలు చొప్పున ఇచ్చిన ప్రభుత్వ అసైన్డ్ భూములు అన్యాక్రాంతానికి గురవుతున్నాయని అందులో ప్రభుత్వ అవసరాల నిమిత్తం కూడా దళితుల నుండి భూమి తీసుకొని ఇప్పటికి వారికి ఎలాంటి ప్రత్యామ్నాయం చూపడం లేదని, ఆ దళిత కుటుంబాలు సంవత్సరాల తరబడి సంబంధిత అధికారుల చుట్టూ తిరిగి తిరిగి ఎవరికి చెప్పుకున్నా ప్రయోజనం లేకపోగా ఎవరికి చెప్పుకోలో తెలవని అయోమయ నిస్సహాయ పరిస్థితిలో ఉన్నారని ఇప్పటికే అలాగే మరికొన్ని దళితులకు ఇచ్చిన భూములలో సర్వే నంబర్లు చూపించకపోవడం దళితులు తీవ్ర ఆందోళన గురవుతున్న పరిస్థితి కాబట్టి దీనిపై తక్షణమే సంబంధిత మండల డివిజన్ అధికారులతో పాటు జిల్లా కలెక్టర్ గారు తక్షణమే స్పందించి ఈ దళితులకు న్యాయం చేయాలని పోరాట సంఘం డిమాండ్ చేస్తున్నది అని లేనిపక్షంలో దళితులను సమీకరించి ఉద్యమించాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పోడేటి దయాకర్ చెన్నారావుపేట మండల నాయకులు ఎర్ర సాయి చంద్, పోచయ్య శంకర్ నిర్మల భూపాల్ రెడ్డి రమేష్ అంకమ్మ తదితరులు పాల్గొన్నారు. 19

# ఆర్టీసీ డ్రైవర్ నిర్లక్ష్యం..! నిండు ప్రాణం బలి..!

**ఉప్పల్లో ద్విచక్ర వాహనం పైకి ఎక్కిన ఆర్టీసీ బస్సు..!**
**రాములపల్లికి చెందిన వంటకాల రామ్ రెడ్డి మృతి**
**ఆర్టీసీ సంస్థ న్యాయం చేయాలంటూ బంధువుల ఆందోళన**
**హుజురాబాద్-పరకాల ప్రధాన రహదారిపై ఉద్రిక్తత..!**

**హనుమకొండ జిల్లా ప్రతినిధి /కమలాపూర్ ఏప్రిల్ 22 ప్రజా జ్యోతి న్యూస్**



ఆర్టీసీ డ్రైవర్ నిర్లక్ష్యానికి ఓ నిండు ప్రాణం బలైపోయింది. రైతుగా జీవితాన్ని గడుపుతూ ఏదో పని కోసం పొరుగూరికి వస్తే ఆర్టీసీ బస్సు మింగేసింది. అడ్డు అదుపు లేకుండా ఆర్టీసీ డ్రైవర్లు వ్యవహరిస్తున్న తీరుకు ఈ ప్రమాదం నిండు నిదర్శనం. నిర్లక్ష్యంగా రాంగ్ రూట్ లో బస్సులు నడుపుతూ నిర్లక్ష్యంగా వ్యవహరించిన తీరుపై గ్రామస్తుల ఆగ్రహజ్వాలలు వెలువడ్డాయి. నిర్లక్ష్యంగా ప్రాణం తీసిన డ్రైవర్ తీరుపై సంఘటన స్థలంలో ఉన్న ప్రజలు ఆగ్రహానికి లోనయ్యారు. ఆర్టీసీ డ్రైవర్లు చేస్తున్న తప్పిదాలకు బస్సులు ప్రయాణికుల జీవితాలతో పాటు,రోడ్డుపై ప్రయాణిస్తున్న వారి జీవితాలు సైతం అగమ్య గోచరంగా కనిపిస్తున్నాయి. హనుమకొండ జిల్లాలో వారం రోజుల్లోనే సుమారు నాలుగు బస్సులు ప్రమాదాలకు గురి కావడం పట్ల ప్రజలంతా తీవ్రస్థాయిలో అసహనం వ్యక్తం చేస్తున్నారు. బస్సు ప్రయాణం భద్రం అనే పదం పోయి బస్సు ప్రయాణం భయంకరం అనే పరిస్థితికి పరిస్థితులు రోజురోజుకీ మారుతున్నాయి. దీనికి కారణం ప్రభుత్వ నిర్లక్ష్యమా లేక ఆర్టీసీ అధికారుల పర్యవేక్షణ లోపమా అనే ప్రశ్నలకు తావిస్తుంది. హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలంలోని ఉప్పల్ గ్రామపంచాయతీ పరిధిలో ఉదయం పరకాల డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ఉప్పల్ బస్టాండుకు చేరుకోవాల్సి ఉంది. ఈ క్రమంలోనే ఆర్టీసీ డ్రైవర్ బస్సును వెళ్లాల్సిన దారి నుండి కాకుండా ఆపోజిట్ రాంగ్ రూట్లో వేగంగా బస్సును పోనిస్తున్నారు. కమలాపూర్ మండలంలోని కన్నూరు (రాములపల్లి) గ్రామానికి చెందిన వంటకాల రామ్ రెడ్డి (52) తన ద్విచక్ర వాహనంపై సరైన రహదారి వెంబడి వస్తున్నారు. వేగంగా వచ్చిన ఆర్టీసీ బస్సు అమాంతం రామ్ రెడ్డి ఉన్న ద్విచక్ర వాహనంపై ఒక్కసారిగా దూసుకు వెళ్లడంతో సుమారు 20 మీటర్ల వరకు రామ్ రెడ్డి బస్సు కింద తన ద్విచక్ర వాహనంతో ముందుకు నెట్టుకు వెళ్లాడు. ప్రమాదం పసిగట్టే లోపే అక్కడికక్కడే రామ్ రెడ్డి మృతి చెందాడని, గ్రామస్తులు వచ్చి చూసేసరికి జరగాల్సిన నష్టం జరిగిపోయిందని గ్రామస్తులు వివరించారు. ఘటన స్థలానికి చేరుకున్న సిఐ హరికృష్ణ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. డ్రైవర్ నిర్లక్ష్యంతో ఆర్టీసీ బస్సును వేగంగా,రాంగ్ రూట్ లో తీసుకు రావడంతోనే ఈ ప్రమాదం సంభవించిందని ఆగ్రహం వ్యక్తం చేస్తూ పెద్ద ఎత్తున రాములపల్లె గ్రామస్తులు ,మృతుడి బంధువులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ హుజురాబాద్ పరకాల ప్రధాన రహదారిపై ఆర్టీసీ సంస్థ న్యాయం చేయాలంటూ బైఠాయించారు. గంటల పాటు ధర్నా రాస్తారోకో మృతదేహంతో నిరసన తెలుపడంతో పెద్ద ఎత్తున ప్రధాన రహదారిపై వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. ఉద్రిక్తత పరిస్థితులు నెలకొనడం తో కమలాపూర్ సిఐ హరికృష్ణ ఘటన స్థలానికి చేరుకొని ఆందోళన కారులను నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. అయినా వినకపోవడంతో ఆర్టీసీ అధికారు లు రావాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. పరకాల డిపో మేనేజర్,పోలీసులు,మృతుడి బంధువుల తో సంప్రదింపులు జరుపుతున్నట్లు సమాచారం. దీంతో అర్ధరాత్రి వరకు బస్టాండ్ లోనే మృతదేహం తో బంధువులు నిరసన తెలిపారు.



# ఇంటర్ పరీక్షా ఫలితాలలో తేజస్విని విద్యార్థుల హవా




**భూపాల్ పల్లి టౌన్, ఏప్రిల్ , 22(ప్రజాజ్యోతి):**

మంగళవారం రోజున తెలంగాణ బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ విడుదల చేసిన పరీక్షా ఫలితాలలో, భూపాలపల్లి జిల్లా కేంద్రానికి చెందిన, తేజస్విని జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ మార్కులు మార్కులు సాధించారని కళాశాల కరస్పాండ్ బిల్లా రాజిరెడ్డి తెలిపారు. వివరాలలోకి వెళితే కళాశాలలో చదువుతున్న ద్వితీయ సంవత్సరం విద్యార్థులు, ఎంపీసీ విభాగంలో డి అనూష 977, జి. రాహుల్ 951, బైపీసీ విభాగంలో బి. హాసిని 951, అలాగే ప్రథమ సంవత్సరంలో ఎం. ఈ.సీ విభాగంలో ఏం వందన 474, ఎంపీసీ విభాగంలో శ్రీజ 453, లహరి428 మార్కులు సాధించారు. ఈ విధంగా ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు కరస్పాండెంట్ రాజిరెడ్డి స్వీట్స్ అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు. ఇంతటి ఫలితాలు సాధించిన విద్యార్థులకు,అధ్యాపకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. 9

# ఇంటర్ లో అత్యధిక మార్కులు సాధించిన మైనార్టీ కళాశాల విద్యార్థులు



**భూపాలపల్లి రూరల్, ఏప్రిల్ , 22(ప్రజాజ్యోతి):**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రం లోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎ.రవి తెలిపారు. ద్వితీయ సంవత్సరం బైపిసి నుండి మచ్చిక సాయి తేజ 984, మొహమ్మద్ సాబీర్ పాషా 963, ఎంపీసీ నుండి ఎస్. వివేక్ 948, ఎండి వసీం అహ్మద్ 945 ప్రథమ సంవత్సరం ఎంపీసీ నుండి ఎండి. రియాన్ 416, జి.రాజ్ కుమార్ 405, బైపిసి నుండి ఎండి.అత్తఉర్రహ్మాన్ 356 సాధించారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను, ఉత్తమ బోధనను అందించి విద్యార్థులు మంచి మార్కులను సాధించడానికి కృషిచేసిన అధ్యాపకులను ప్రిన్సిపాల్ అభినందించారు. కళాశాల అధ్యాపకులు రాజ్ కుమార్ ,శేఖర్ ,సుధాకర్, కృష్ణ, ముస్తఫా, గీతారాణి, వార్డెన్ షేక్ వలి పాషా పాల్గొన్నారు10

# మాజీ సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శ



**కొడకండ్ల రూరల్,ఏప్రిల్ , 22(ప్రజాజ్యోతి):**

మండలంలోని గిర్నీ తండ గ్రామ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సర్పంచ్ ధారావత్ రాజు కుమార్ నాయక్ తాత భుక్య సక్రు (86) అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న మాజీ మంత్రి మంగళవారం గిర్నీ తండ లోని వారి ఇంటికి వెళ్లిన ఎర్రబెల్లి దయాకర్ రావు వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.

# అమీనాబాద్ మోడల్ స్కూల్ ఇంటర్మీడియట్ ఫలితాల్లో విజయభేరి





**చేన్నరావుపేట ఏప్రిల్ , 22(ప్రజాజ్యోతి):**

అమీనాబాద్ మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజ్ పరీక్ష రాసిన విద్యార్థిని విద్యార్థులు మంచి ఫలితాలను సాధించారు పెండ్యాల అక్షయ (గ్రామం గురిజాల) బైపిసి సెకండియర్ సంబం ధించిన విద్యార్థిని వెయ్యి మార్కులకు గాను 970 మార్కులు సాధించింది, మంచిక లక్ష్మీ ప్రసన్న 861 అదేవిధంగా ఎంపీసీ సెకండ్ ఇయర్ సంబంధించిన వేమునూరి కీర్తన (జల్లి గ్రామం) 1000 మార్కులకు గాను 967 మార్కులు సాధించింది , బొల్లోజు రిషిత(తిమారాయిని పహాడ్)927 సెకండియర్ విద్యార్థిని కొంకాల సౌమ్య ( జల్లి గ్రామం) 837 మార్కులు , బాదావత్ మమత(సాదిరెడ్డిపల్లి) 699 ఎంపీసీ ఫస్ట్ ఇయర్ గంధం హాసిని452/470 (జల్లి గ్రామం) యుద్ధమారి అంజని బైపిసి ఫస్టియర్ 412/440జన్ను పూజిత ఫస్ట్ ఇయర్ 399/500 మంచి మార్కులను సాధించిన విద్యార్థినీ విద్యార్థులను ప్రిన్సిపల్ శ్రీమతి సిహెచ్ జ్యోతి మరియు ఉపాధ్యాయ బృందం అంతా అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఇంటర్ సెకండ్ ఇయర్ ఫలితాల్లో సత్తా

**-955 మార్కులతో టాప్ టెన్ లో స్థానం దక్కించుకున్న శ్రావణి...**



**కొడకండ్ల రూరల్ ,ఏప్రిల్ , 22(ప్రజాజ్యోతి):**

ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాలు విడుదల అ–య్యాయి. ఇంటర్ ఫస్ట్ ఇయర్, సెకండ్ ఇయర్ ఫలితాలను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు ఇంటర్మీడియట్ బోర్డు కార్యాలయంలో విడుదల చేశారు. కాగా ఇంటర్మీడియట్ ఫలితాల్లో మండలంలోని బోడోని కుంట తండ గ్రామానికి చెందిన విద్యార్థిని సత్తా చాటింది. హైద్రాబాద్ గచ్చిబౌలి లో ప్రభుత్వ ప్రతిభ (కాలేజ్ ఆఫ్ ఎక్సెన్స్) కళాశాలలో సెకండ్ ఇయర్ చదువుతున్న ధరావత్ శ్రావణి (955/1000)మార్కులు సాధించి టాప్ టెన్లో స్థానం దక్కించుకుంది. లెక్చరర్ల సహకారంతో విజయం సాధించానని విద్యార్థిని తెలిపింది. భవిష్యత్తులో డాక్టర్ అయి పేదలకు సేవ చేయడమే తన లక్ష్యమని చెప్పుకొచ్చింది. తమ కూతురు చదువులో ప్రతిభను చూసి తల్లిదండ్రులైన బాలు నాయక్ – సునీత లు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## ఇంటర్ ఫలితాల్లో తొర్రూరు విద్యార్థికి రాష్ట్రస్థాయి ర్యాంకు







**తొర్రూరు, ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి ) :**
ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం పరీక్ష ఫలితాల్లో తొర్రూర్ కు చెందిన గడల రామ్ చరణ్ రాష్ట్రస్థాయిలో మూడవ ర్యాంకు సాధించాడు. హనువ ుకొండలోని ప్రతిభ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్న రామ్ చరణ్ మంగళవారం తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో ప్రథమ సంవత్సరం బైపీసీ విభాగంలో 440 మార్కులకు గాను గడల రామ్ చరణ్ 436 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో మూడవ ర్యాంకు సాధించాడు. అదేవిధంగా ఇంటర్ ఫలితాల్లో ప్రతిభా జూనియర్ కళాశాల చెందిన పలువురు విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి విజయదుందుభి మ్రోగించారు. ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభాగంలో 470 మార్కులకు గాను ఎం అంజలి అనే విద్యార్థిని 466 మార్కులు, బి శరణ్య మోలి 464 మార్కులు, జి కీర్తన 452 మార్కులు, బి దీపిక, ఎం అభినవ్ అమృత 461 మార్కులు, బి హాసిని 460 మార్కులు సాధించారు.ా సిఇసి విభాగంలో దియా మండల్ 469 మార్కులు సాధించారు. కాగా ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో ఆర్ వైష్ణవి 986 మార్కులు 983 మార్కులు ఎం సోనియా 981 మార్కులు బైపిసి విభాగంలో ప్రియాంక బౌమిక్ 967 మార్కులు సాధించి విజయకేతనం ఎగురవేశారు. కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో కళాశాల డైరెక్టర్లు కేఎల ్ఎన్ ఆచార్య, కే సత్యనారాయణ రెడ్డి , శ్రవణ్ రావు, తిరుపతి తదితరులు మాట్లాడుతూ ఇంటర్మీడియట్ ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించి తమ కళాశాల ప్రత్యేకతను మరోసారి చాటిచెప్పిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. 24

## ఉపాధ్యాయులు సమాజ నిర్మాతలు..

**-పదవి విరమణ,ఆత్మీయ అభినందన సన్మాన మహోత్సవం..**



**పర్వతగిరి, ఏప్రిల్ , 22(ప్రజాజ్యోతి):**
పర్వతగిరి మండలంలోని బూర్గుమళ్ళ గ్రామం మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయులు కొనసాగిస్తూ ఈనెల 30 తేదీన ఉద్యోగ విరమణ చేయు సందర్భంగా మంగళవారం రోజు అదే పాఠశాలలో ఉపాధ్యాయ పదవి విరమణ ఆత్మీయ అభినందన సన్మాన మహోత్సవం కార్యక్రమాన్ని మొదట బొడ్రాయి దగ్గర మొదలుకొని ప్రధానోపాధ్యాయులు మడత శ్రీనివాస్– జలాదేవిని పాఠశాల విద్యార్థులు గ్రామస్తులు విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ఎడ్ల బండి పై ఊరేగింపు గా పాఠశాలలోకి తీసుకొచ్చి ఘనంగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. మొదటిసారిగా వెంకటాపూర్ గ్రామంలో స్పెషల్ టీచర్ గా చేరి అనంతరం నెక్కొండ, పెద్దకొర్పోల్, అన్నారం, డోర్నకల్, బూర్గుమల్ల పాఠశాలల్లో గత 35 సంవత్సరాలుగా ఉపాధ్యాయులుగా, ప్రధానోపాధ్యాయులుగా, విధులు నిర్వహి ంచి ఈనెల 30న పదవీ విరమణ సందర్భంగా ముందస్తుగా బూర్గుమల్ల పాఠశాల లో ఆత్మీయ సన్మాన పదవి విరమణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

**గురువు మడత శ్రీనివాస్ దగ్గర విద్య అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదిగిన విద్యార్థులు ఎందరో...**

1989లో ఉపాధ్యాయ వృత్తిలో ఉద్యోగం సంపాదించి నాటినుండి నేటి వరకు ఎందరో విద్యార్థులకు విద్యను బోధించారు . విద్యను అభ్యసించిన విద్యార్థులలో కొందరు సీఐలుగా మరికొందరు ఉపాధ్యాయులు వివిధ ఉద్యోగ అవకాశాలు సంపాదించుకొని ఉన్నత స్థాయిలకు ఎదిగారు ఈరోజు తమ గురువు అయినటువంటి మడత శ్రీనివాస్ పదవి విరమణ అనగానే ఎక్కడో ఉద్యోగరీత్యా విధులు నిర్వహిస్తున్నటువంటి తమ విద్యార్థులు గురువుగారికి పాదాభివందనం చేసుకోవడానికి తమ ఉద్యోగాలను ఈరోజు పక్కనపెట్టి పదవి విరమణ కార్యక్రమానికి హాజరై గురువుగారికి శాలువాలతో సత్కరించి పాదాభివందనం చేసుకున్నారు కొంతవ ంది ఆయన విద్యార్థులు. బూరుమల్ల పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పూర్వ విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు గురుముల పాఠశాల ప్రధానోపాధ్యాయులు మడత శ్రీనివాస్ శిష్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఇంటర్ ఫలితాల్లో అత్యంత ప్రతిభ కనబర్చిన వెంకటాపూర్ ప్రభుత్వ కళాశాల విద్యార్థులు





**-బైపిసి ఫస్ట్ ఇయర్ లో 440 మార్కులకు 428 మార్కులు సాధించిన బేతి ప్రణవి**
**-బైపిసి సెకండ్ ఇయర్ లో 1000 మార్కులకు 924 మార్కులు సాధించిన కౌటం ప్రియాంక**
**-విద్యార్థులు ప్రణవి, ప్రియాంకలకు అభినందనలు తెలిపిన కళాశాల ఉపాధ్యాయ బృందం**

**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):**
ములుగు జిల్లా వెంకటాపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో అత్యంత ప్రతిభ కనబరిచారు .ఇంటర్ విద్యాశాఖ అధికారులు మంగళవారం ఇంటర్ ఫలితాలను విడుదల చేసిన విషయం తెలిసిందే. కాగా, ఈ ఫలితాల్లో వెంకటాపూర్ ప్రభుత్వ కళాశాలకు చెందిన విద్యార్థులు మంచి మార్కులు సాధించి కళాశాల పేరును నిలబెట్టారు. వెంకటాపూర్ మండలంలోని ఎల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన బేతి ప్రణవి బైపీసీ మొదటి సంవత్సరంలో 440 మార్కులకు గాను 428 మార్కులు సాధించి ప్రభుత్వ కళాశాల టాపర్ గా నిలిచారు. దీంతో కళాశాల అధ్యాపకులు,కళాశాల విద్యార్థులు గ్రామస్తులు బేతి ప్రణవికి అభినందనలు తెలియజేశారు. అదేవిదంగా బైపిసి ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో వెంకటాపూర్ గ్రామానికి చెందిన కౌటం ప్రియాంక 1000 మార్కులకు గాను 924 మార్కులు సాధించి కళాశాలకు మంచి పేరు తీసుకొచ్చారు. ఈ సందర్భంగా బేతి ప్రణవి, కౌటం ప్రియాంకలు మాట్లాడుతూ.. ప్రైవేటు కళాశాలకు దీటుగా ప్రభుత్వ కళాశాలలో విద్యను బోధించి మాకు మంచి మార్కులు రావడానికి కృషిచేసిన వెంకటాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులకు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో సైతం ఎక్కువ మార్కులు సాధించి కళాశాలకు మంచి పేరు తీసుకొస్తామని వారు పేర్కొన్నారు.

## సిపిఐ ఎంఎల్ 56వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




**కొత్తగూడ ఏప్రిల్ , 22(ప్రజాజ్యోతి):**
సిపిఐ ఎంఎల్ 56వ ఆవిర్భావ దినోత్సవం, రష్యా విప్లవ రథసారథి కామ్రేడ్ లెనిన్ 145వ జయంతి సందర్భంగా కొత్తగూడ మండల కేంద్రం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కామ్రేడ్ పాలడుగు కృష్ణ స్మారక భవనం ముందు జెండా గద్దెపై సుత్తి కొడవలి గుర్తు ఎర్రని జెండాను ఆవిష్కరించి లెనిన్ చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. మండలంలోని ముష్మి, లడాయి గడ్డ, బోత్త వానిగూడెం, ఎదుళ్లపల్లి, పొ గుళ్లపల్లి, పెగడపల్లి, ఓటాయి, ఎంచగూడెం, గుండంపల్లి, లక్షింపురం, దుర్గారం, గుంజేడు తదితర గ్రామాలలో పార్టీ ఆవిర్భవం జెండాలు ఎగరవేయడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కొత్తగూడ సబ్ డివిజన్ కార్యదర్శి ఇడంపాక శ్రీశైలం మాట్లాడుతూ 1969 ఏప్రిల్ 22న లెనిన్ పుట్టిన రోజున,భారతదేశంలో చారిత్రిక రాజకీయ నేపథ్యంలో సిపిఐ ఎంఎల్ పార్టీ ఏర్పాటు చేయడం జరిగింది. నూతన ప్రజాస్వామిక విప్లవ లక్ష్యంతో అర్ధవలస అర్ధ భూస్వామ్య సమాజాన్ని కూల్చి నూతన సమాజాన్ని ఆవిష్కరించడం కోసం ఎందరో అమరవీరులు తమ రక్తాన్ని నేలతల్లి ముక్తి కోసం దారపోశారని అన్నారు. వర్గ సంకర రాజకీయాలను ఓడించి విప్లవ రాజకీయాలు విప్లవ పందాను ముందుకు తీసుకొచ్చి దేశ ప్రజల ముందు నిలబెట్టింది, పార్లమెంటరీ రాజకీయాల ద్వారా ఈ వ్యవస్థ మారదని దీర్ఘకాల ప్రజాయుద్ధపంద అంతిమంగా సాయుధ పోరాటం ద్వారా ఈ వ్యవస్థ మారుద్దమని విశ్వసించి ఆచరించి దానికోసం ఎన్నో త్యాగాలు చేసి ప్రజలకు విశ్వాసం కలిగించింది సిపిఐ ఎంఎల్, నేటికీ ఆ రాజకీయాలే ప్రజల విముక ్తికి మార్గమని ఆచరణలో రుజువైంది. నేడు బిజెపి హిందూ మతోన్మాదం పేరుతో దూకుడు గా ముందుకు వచ్చి ప్రజల మధ్య ఐక్యత లేకుండా మతం,కుల ం,విభజన చేస్తూ రాజకీయాలకు పాల్పడుతుంది మధ్య భారతదేశంలో మైనింగ్ కంపెనీల ప్రయోజనాల కొరకు అడవి సంపదను కార్పొరేట్ శక్తులకు కట్ట బెట్టడానికి నక్సలైట్ల అణచివేత పేరుతో ఆపరేషన్ కగార్ ని తీసుకొచ్చి ఆదివాసీ అమాయక ప్రజలను లను హత్యలు చేస్తుందని ఆరోపించారు. తక్షణమే ఆపరేషన్ కగార్ ని నిలిపివేయాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ డిమాండ్ చేస్తుంది. ప్రజా సమస్యల పరిష్కారం కోసం మార్క్సయిజం లేనినిజం మావో ఆలోచన విధానమే అనుసరణీయమని దాని వెలుగులో ప్రజలంతా ఐక్యంగా ఉద్యమించాలని వారు ప్రజలకు పిలుపునిచ్చారు. పార్టీ నాయకులు యాదగిరి యుగంధర్, పసునూరి రాజమల్లు, బూర్కా బుచ్చి రాములు, భూక్య శంకర్, పూర్ణచందర్, జామ్ల, రామ్ సింగ్, నరేష్, బిచ్చు, సమ్మయ్య, ఐలయ్య, దేవేందర్, కొమురయ్య, రామస్వామి, ప్రభాకర్, భానోత్ మోహన్, రాందన్, ఈరియా, గట్టి భద్రక్క, లక్ష్మి, పాల్గొన్నారు.

## పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ,ఝాన్సీ రెడ్డిలను మర్యాదపూర్వకంగా కలిసిన స్వర్ణ భారతీ మండల సమాఖ్య ప్రతినిధులు.

**-మహిళల అభివృద్ధి సమాజ పురోగతి కి కీలకం. మహిళా సంఘాల ఆర్థిక అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తనని హామీ.**

**రాయపర్తి మండలం:ఏప్రిల్ , 22 (ప్రజాజ్యోతి):**
పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని ఝాన్సీ రెడ్డిని స్వర్ణ భారతీ మండల సమాఖ్య అధ్యక్షురాలు శ్రీరాముల నీరజ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మండలంలో క్రియాశీలకంగా ఉన్న 14,000 మంది మహిళ సంఘాల సభ్యుల అభివృద్ధికి అవసరమైన సహకారాన్ని అందించాల్సిందిగా ఆమె ఎమ్మెల్యే ను కోరారు. ఈ సమావేశంలో కార్యదర్శి పి. ప్రణిత, కోశాధికారి ఎం.డీ రేష్మలు కూడా పాల్గొన్నారు .మహిళా సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం నుండి మరింత సహకారం అందేలా చర్యలు తీసుకోవాలని ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూమహిళల అభివృద్ధి మన సమాజ పురోగతికి కీలకం వారి ఆర్థిక, సామాజిక స్థితిగత ులు మెరుగుపడాలంటే ప్రభుత్వ సహకారంతో పాటు సమాజం కూడా బాధ్యతగా ముందుకు రావాలి. మీరు చేస్తున్న పని అభినందనీయం. మీకు నా పూర్తి సహకారం ఉంటుంది. అని హామీ ఇచ్చారు. మండల పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు మాచర్ల ప్రభాకర్, మాజీ టీపీసీసీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి, నాయకులు సురేందర్రావు, నాయకులు, మహిళా సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర నాయకులు యాదగిరి మహిళా సంఘాల నాయకులు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## మాజీ సర్పంచ్ కుటుంబానికి పరామర్శ



**కొడకండ్ల రూరల్, ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి):**
మండలంలోని గిర్నీ తండ గ్రామ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ ధారావత్ రాజు కుమార్ నాయక్ తాత భుక్య సక్రు (86) అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మంగళవారం గిర్నీ తండ లోని వారి ఇంటికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. 44

# ప్రపంచ ధరిత్రి దినోత్సవం సందర్భంగా రైతులకు అవగాహన..

**పర్వతగిరి,ఏప్రిల్ , 22 (ప్రజాజ్యోతి):**

పర్వతగిరి మండలంలోని నారాయణ పురం గ్రామంలో ప్రజ్వల్ సంస్థ ఆధ్వర్యంలో పి యు మేనేజర్ హిమ వర్షిని సమక్షంలో రైతులకు ప్రపంచ ధరిత్రి దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమము ఏర్పాటు చేశారు. మేనేజర్ హిమ వర్షిని మాట్లాడుతూప్రపంచ భూమి దినోత్సవం అంటే ఇది వాతావరణ మార్పు, పర్యావరణ క్షీణితకు వ్యతిరేకంగా పోరాటంలో ప్రజలు అవగాహన పెంచుకోవడానికి, చర్యలు తీసుకోవడానికి రైతులు చైతన్యం కావాలని సూచించారు. ప్రపంచవ్యాప్తంగా ధరిత్రి దినోత్సవం జరుపుకుంటారు, అదేవిధంగా ప్రజ్వల్ సంస్థ ఆధ్వర్యంలో రైతులకు ఎప్పటికప్పుడు భూమి ఆరోగ్యం కొరకు సస్యరక్షణ పద్ధతులైన సాంప్రదాయ, యాంత్రిక/ భౌతిక, జీవ, రసాయన పద్ధతులను పాటించాలని, పర్యావరణ అనుకూలతకు మన సహజ వనరులను సంరక్షించడం, పర్యావరణాన్ని పరిరక్షించడం మన అందరి బాధ్యత అని చెప్పుతూ రైతులలో అవగాహన కల్పించడం జరిగింది. ముఖ్యంగా వాతావరణ మార్పు ప్రభావాలను తగ్గించడం కొరకు సహజ ఎరువుల వాడకం వంటి పద్ధతులకు ప్రాధాన్యత ఇస్తుంది భారతదేశంలో నేల పునరుత్పత్తి వ్యవసాయం వలన పంట దిగుబడిని పెంచడమే కాకుండా పెట్టుబడి ఖర్చులను తగ్గించడం, వాతావరణ సంబంధిత సవాళ్లకు




స్థితిస్థాపకతను మెరుగుపర చడం, సాంప్రదాయ వ్యవసాయ జ్ఞానాన్ని పరిరక్షించడం ద్వారా రైతుల సామాజిక ఆర్థిక శ్రేయస్సును కూడా పరిష్కరిస్తుంది, భవిష్యత్ తరాలకు పర్యావరణాన్ని పరిరక్షిస్తూనే ఆహార భద్రతను నిర్ధారించడానికి ఇది ఒక్క ఆశాజనక పరిష్కారంగా పనిచేస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రజ్వల్ సంస్థ ప్రతినిధులు సుజాత, స్కైలాబ్ బాబు, బద్రు నాయక్, కోమల, వెంకటలక్ష్మి, మమత, అనిల్ , గ్రామంలోని రైతులు తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి ద్వారా సమస్యలు పరిష్కారం




**చిట్యాల ( ప్రజా జ్యోతి ) ఏప్రిల్ 22,**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన" భూ భారతి " చట్టం ద్వారా భూ సమస్యలు పరిష్కారం అవుతాయని శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో తహసిల్దార్ ఏమి ఆధ్వర్యంలో భూభారతి ఆర్ ఓ ఆర్ 2025 రెవెన్యూ చట్టంపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, కలెక్టర్ రాహుల్ శర్మ, అడిషనల్ కలెక్టర్ అశోక్ కుమార్ ఆర్డిఓ రవి లు పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పాలనలో ప్రవేశపెట్టిన ధరణి చట్టం ద్వారా రైతులు నష్టపోయారని అన్నారు. ధరణి లోపాలతో అధికారులు, రైతుల మధ్య అనేక ఘర్షణలకు దారితీస్తుందని తెలిపారు. మేధావులు రాజకీయ నాయకులు రైతు సంఘాల నాయకులు అధికారుల సమన్వయంతో చర్చించి అనాదిగా వస్తున్న భూ సమస్యలను సత్వర పరిష్కారానికై ముందడుగు వేయాలని ప్రభుత్వం భూ పార్వతి ఆర్ చట్టాన్ని ప్రభుత్వం రూపొందించినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ధరణి వ్యవస్థల సరైన మార్గదర్శకాలు లేక పొరపాట్ల సవరణకు కలెక్టర్ మినహా ఏ అధికారికి అవకాశాలు లేదని దీంతో భూ సమస్యలు వేల సంఖ్యలో పేరుకుపోయాయని అన్నారు ప్రభుత్వం భూ సమస్యలపై స్పష్టమైన మార్గాలు ఇచ్చిందని ఈ చట్టం ద్వారా పొరపాట్ల సవరణకు అప్పులు చేసుకొని సమస్య పరిష్కరించుకునే అవకాశం ఉందని భూ వివరాలు ప్రతి సంవత్సరం డిసెంబర్ లో వెల్లడవుతాయని తెలిపారు. అధికారులు నాయకులు రైతులు పాల్గొన్నారు.

# నేడు గంగమ్మ బోనాల జాతర

**- ఆలయం వద్ద పూర్తయిన ఏర్పాట్లు**



**వరంగల్ సిటీ, ఏప్రిల్ 22 (ప్రజాజ్యోతి):**

నగరంలోని రంగశాయిపేట బెస్తం చెరువు వద్దగల శ్రీ గంగమ్మ తల్లి దేవాలయం బోనాల జాతరకు ముస్తాబైంది. గంగమ్మ తల్లి ప్రతిష్టాపన జరిగి ఏడాది కాలం పూర్తయినందున మొదటి వార్షికోత్సవ వేడుకలను ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున ఆలయ ప్రాంగణమంతా చలువ పందిల్లు వేశారు. పచ్చని మామిడాకుల తోరణాలు కట్టి, ఆలయాన్ని శుద్ధి చేసి రంగులు వేశారు. విద్యుత్తు వెలుగుల మధ్య ఆలయ ప్రాంగణం కాంతులతో విరాజిల్లుతోంది. నేడు ఉదయం విగ్న గణాధిపతి పూజతో ఉత్సవాలను ప్రారంభించి, సాయంత్రం 5గం.లకు రంగశాయిపేట గంగపుత్ర సంఘం నుండి భక్తులు డప్పు చప్పుల్లు, కళాకారుల నృత్యాలతో బోనాలు నెత్తిన పెట్టుకొని గంగమ్మ ఆలయానికి చేరుకొని మొక్కులు సమర్పిస్తారు. ఈ జాతరకు భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావాలని గంగపుత్ర సంఘం బాధ్యులు ఎలుగు రాం చందర్, బైరి మహేందర్, ఎలుగు శ్రీనివాస్, దామెర వెంకటేశ్వర్లు, బైరి రామేశ్వర్, ఎలుగు సాంబేశం, పాకాల వెంకటస్వామి తదితరులు కోరారు.

# తెలంగాణ భవన నిర్మాణ కార్మిక శాఖ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు



**నర్సంపేట,ఏప్రిల్ 22,ప్రజాజ్యోతి**

వ్యవసాయ మార్కెట్ ఆవరణలో మంగళవారం తెలంగాణ కార్మిక శాఖ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయగా లేబర్ ఆఫీసర్ వినోద్ కుమార్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ కార్మికులకు అత్యవసర సమయంలో స్వచ్ఛమైన నీటిని అందించేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పని ఒత్తిడిలో కార్మికులు ఉంటున్నారని వారికి మండుతున్న ఎండల నుండి దాహార్తిని తీర్చేందుకు ఈ చలివేంద్రం ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు .తెలంగాణ భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ మండలి హనుమకొండ జిల్లా వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్నిసద్వినియోగం చేసుకోవాలని ఆకాంక్షించారు. అధికారుల ఆదేశానుసారం కార్మికులకు, ప్రజలకు ఎండాకాలం దాహార్తిని తీర్చే సదుద్దేశముతో చలి వేంద్రవను ప్రారంభించడం జరిగింద పరిసర గ్రామాల నుంచి నర్సంపేటపనిచేయడం వచ్చిన కార్మికులు ప్రజలు చలివేంద్రంలో ఏర్పాటు చేసిన చల్లని నీరు తాగి దాహార్తిని తీర్చుకోవాలని కోరారు.

# ఇంటర్ ఫలితాలలో కేజిబివీ చెన్నారావుపేట విద్యార్థుల ప్రభంజనం

**చెన్నారావుపేట ఏప్రిల్22 ( ప్రజా జ్యోతి)**



ఇంటర్ ఫలితాలలో కేజీబీవీ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు.ఎం పి హెచ్ డబ్ల్యు మరియు సిఇసి రెండు విభాగాలలో కలిపి 92 % ఉత్తీర్ణత సాధించారు. ఎం పి హెచ్ డబ్ల్యు విభాగంలో మొదటి సంవత్సరంలో 495/500 పాలకుర్తి ఐశ్వర్య జిల్లా ప్రథమ స్థానాన్ని సాధించింది. 478/500 తో బి. మహేశ్వరి రెండవ స్థానాన్ని సాధించింది. ఎం పి హెచ్ డబ్ల్యు రెండవ సంవత్సరం 979/1000 మార్కులతో టి. వైష్ణవి జిల్లా ప్రధమస్థానం సాధించడం జరిగింది. సీఈసి రెండవ సంవత్సరంలో 864/1000 మార్కులతో ఎన్. జలజ కళాశాలలో ప్రథమ స్థానం, సిఇసి ప్రథమ సంవత్సరంలో ఏ. నిఖిత 374/500 మార్కులతో కళాశాలలో ప్రథమ స్థానం సాధించింది. ఇంటర్ ఫలితాలలో మంచి మార్కులు సాధించడం పాఠశాలకి ఎంతో గర్వకారణం అని పాఠశాల ప్రత్యేక అధికారిని ఎం. జ్యోతి తెలియజేశారు. ఇంతటి విజయాన్ని సాధించినందుకు ఉపాధ్యాయులు సుజాత, మౌనిక, ఉమ, కవిత, సరిత, భార్గవి, అనితలను మరియు విద్యార్థులను ప్రతేక అధికారిని అభినందించడం జరిగింది.

# ఇంటర్ పరీక్ష ఫలితాలలో మెరిసిన రాయపర్తి గురుకుల పాఠశాల విద్యార్థులు



**రాయపర్తి, ఏప్రిల్ , 22(ప్రజాజ్యోతి):**

మంగళవారం వెలువడిన ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల, రాయపర్తి విద్యార్థులు విజయ దుందుభి మోగించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం బైపిసి విభాగంలో జి. అశ్విత 981/1000, ఎంపీసీ. విభాగంలో జి. పవిత్ర 954/1000, ఒకేషనల్ ఎమ్మెల్టి విభాగంలో విభాగంలో ఏ. లయశ్రీ 991/1000 మార్కులు సాధించారు. ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ఫలితాల్లో బైపీసీ విభాగంలో సి హెచ్ వర్షిత 435/440, ఎంఎసీ. విభాగంలో జి శ్రీనిధి. శ్రీనిధి 445/470, ఒకేషనల్ ఎమ్మెల్టి. విభాగంలో కె. హర్షిత 492/500 సాధించారు. ప్రథమ సంవత్సరంలో 96%, ద్వితీయ సంవత్సరంలో 98% ఉత్తీర్ణత సాధించారు. అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థు లను కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. సరిత , ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# మృతుల కుటుంబాలకు చేయూత

**- అత్తి కుమారస్వామి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు**



**పర్వతగిరి, ఏప్రిల్ , 22(ప్రజాజ్యోతి):**

పర్వతగిరి మండలం వడ్లకొండ గ్రామానికి చెందిన వడ్డే సంజీవ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను అత్తి కుమారస్వామి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పరామర్శించి 50 కేజీల బియ్యం అందించారు. అనంతరం అదే గ్రామానికి చెందిన పంతంగి ఉప్పలమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి 50 కేజీల బియ్యం అందించారు. ఈ కార్యక్రమంలో వల్లందాస్ రంగయ్య ఎక్స్ ఎంపీపీ, జుట్టుకొండ చిన్న నరసయ్య, జుట్టుకొండ రమేష్ కాంగ్రెస్ నాయకులు, నరుకుడు రవీందర్ మండల్ ఎస్సీ సెల్ కన్వీనర్, రంగు కుమార్ గౌడ్, వల్లందాస్ చిన్న రంగయ్య వడ్లకొండ కాంగ్రెస్ గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి, జుట్టుకొండ రాజు కాంగ్రెస్ నాయకులు, జుట్టుకొండ దేవేందర్ కాంగ్రెస్ నాయకులు, పట్టాపురం కొమురయ్య కాంగ్రెస్ నాయకులు, జుట్టుకొండ అనిల్ మధ్యబోయిన లింగయ్య, మహమ్మద్ పాషా కాంగ్రెస్ నాయకులు, వడ్డే రాజు గ్రామస్తులు పాల్గొన్నారు.

## గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్ అధికారుల దాడులు



**మహాముత్తారం,ఏప్రిల్ 22. ప్రజాజ్యోతి**

నాటు సారాయి నిర్మూలనకై ప్రత్యేక డ్రైవ్ లో భాగంగా డైరెక్టర్ అఫ్ ఎన్ఫోర్స్మెంట్ కమలాసన్ రెడ్డి డిప్యూటీ కమీషనర్ అఫ్ వరంగల్అంజన్ రావు డిస్ట్రిక్ట్ ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ శ్రీనివాస్ ఆదేశాల మేరకు డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్ సంయుక్తంగా మండలంలోని యత్నారం సింగంపల్లి ముకూనుర్ మరియు బోర్లగూడెం గ్రామాలలో నాటు సారాయి తయారీ స్థావారాలపై దాడులు నిర్వహించి 4 కేసులు నమోదు చేసి ఐదుగురిని అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి 24 లీటర్ల నాటు సారాయి 1000 లీటర్ల చక్కర పానకాన్ని ధ్వంసం చేశారు. తదుపరి నాటు సారాయి అనర్ధాలపై అవగాహనా కలిగించారు. వాటిని తయారు చేసినా కలిగి వున్నా రవాణా చేసిన అమ్మిన చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ దాడులలో ఇన్స్పెక్టర్ డీటీఫ్ భూపాలపల్లి రాజా సమ్మయ్య కాటారం సబ్ ఇన్ స్పెక్టర్ కిష్టయ్య మరియు కానిస్టేబుల్లు వెంకట రాజు కోటేశ్వర్ విమల సునీల్ పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్ష ఫలితాలలో మోడల్ కళాశాల విద్యార్థుల ప్రతిభ



**గణపురం ప్రజాజ్యోతి ఏప్రిల్ 22**

మండల కేంద్రంలోని ఆదర్శ ,కళాశాల లోని ఇంటర్మీడియట్ విద్యార్థులు మంగళవారం విడుదల చేసిన ఇంటర్ ఫలితాల్లో ఉత్తమ ఫలితాలను సాధించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో టి అక్షయ బైపీసీలో 952/1000, ఏం మానస 952/1000 సాధించగా ,ఎంపీసీలో యు అనూష 933/1000, సీఈసీలో ఏం అక్షయ 828/1000 సాధించారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో ఎంపీసీలో బి లహరి 384/470, ఏం లహరి 384/470, బైపీసీలో ఏం సృష్టిత 418/440, సిఈసి లో ఎస్ శ్వేత 415/500 మార్కులను సాధించారు. ఇంటర్ ఫలితాలలో ఆదర్శ పాఠశాల విద్యార్థులు మంచి ఫలితాలు సాధించినందుకు ఆదర్శ పాఠశాల, కళాశాల ప్రిన్సిపల్ తిరుపతి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు. 49

## పేద కుటుంబాలకు అండగా ప్రజా ప్రభుత్వం

**- సన్నబియ్యం పంపిణీ పేదలకు వరం - ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు**



**గణపురం ప్రజాజ్యోతి ఏప్రిల్ 22**

రాష్ట్రంలో నిరుపేద కుటుంబాలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని సన్నబియ్యం పంపిణీ నిరుపేదలకు వరంగా మారిందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం గణపురం మండలం చెల్పూర్ గ్రామంలో దళిత కుటుంబానికి చెందిన దారకొండ నాగరాజు నివాసంలో గ్రామానికి చెందిన నాయకులతో కలిసి నేలపై కూర్చుని భోజనం చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలందరికీ పూర్తిస్థాయిలో ఆహార భద్రత కల్పించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేయడం దేశ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించ బడిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు. బి45

# చరిత్రలో నిలిచేలా రజతోత్సవ సభ

**-కేసీఆర్ సారథ్యంలోనే రాష్ట్ర అభివృద్ధి**

**-జి. ప్రేమలతా రెడ్డి, ఆకుల కుమార్**



**రఘునాథపల్లి, ఏప్రిల్ 22 (ప్రజాజ్యోతి)**

చరిత్రలో నిలిచి పోయేలా బీఆర్ఎస్ రజతోత్సవ సభను నిర్వహిస్తున్నట్లు బిఆర్ఎస్ జిల్లా నాయకులు గాడిపెల్లి ప్రేమలతా రెడ్డి, కుడా మాజీ డైరెక్టర్ ఆకుల కుమార్ లు అన్నారు. మంగళవారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలోనే రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో భివృద్ధి చేశాడని అన్నారు. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, సాగు నీటి ప్రాజెక్టులు, నూతన జిల్లాల ఏర్పాటు, నూతన కలెక్టరేట్ భవనాల నిర్మా ణం, రుణమాఫీ, రైతు బంధు, కల్యాణ లక్ష్మి, కేసీఆర్ కిట్టు లాంటి పథకాలను ప్రవేశపెట్టి అమలు చేశాడని చెప్పారు. ఎన్నికల ముందు అమలుకాని హామీలు ఇచ్చి అధికారంలోకి రాగానే హామీలను విస్మరించి, ప్రజా సంక్షేమాన్ని పూర్తిగా కాంగ్రెస్ విస్మరించిందని అన్నారు. ఆరు గ్యారంటీలు, 420 హామీలు అమలు చేసే వరకు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పోరాటం చేయనున్నట్లు చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యలను ఎండగడుతూ, గులాబీ సైనికులు ప్రతి గడప గడప కు వివరించాలని పిలుపు నిచ్చారు. ఈనెల 27న వరంగల్ లోని ఎల్కతుర్తిలో నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని కోరారు. మండలం నుండి 5వేలకు పైగా జనాలు సభకు తరలివెళ్తున్నట్లు చెప్పారు. ఈసమావేశంలో బిఆర్ఎస్ నియోజకవర్గం నాయకులు, మాజీ ఎంపీపీ వై. కుమార్ గౌడ్, మండల కోఆర్డినేటర్, మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ ముసిపట్ల విజయ్, మార్కెట్ మాజీ డైరెక్టర్ నూనెముంత యాకస్వామి గౌడ్, నాయకులు లోక్కుంట్ల సృజన్ కుమార్,గూడ కిరణ్, బండి కుమార్, కుర్ర కమలాకర్ గౌడ్, మండల యూత్ అధ్యక్షులు దుబ్బాక హరీష్ గౌడ్, ఎడ్ల బాలరాజు, రాజేందర్ నాయక్, సీనద్రి, బాల్నే పర్శరాములు, ముప్పిడి సాంబ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఇష్టపడి చదవాలి పాఠశాల వార్షికోత్సవంలో ఎమ్మెల్యే జీఎస్సార్..

**గణపురం ప్రజాజ్యోతి ఏప్రిల్ 22**

భూపాలపల్లి నియోజకవర్గం గణపురం మండలం చెల్పూర్ గ్రామంలో ప్రాథమికొన్నత పాఠశాల, గణపురం మండలంకేంద్రంలోని మోడల్ స్కూల్ ప్రాథమికోన్నత పాఠశాలలో జరిగిన పాఠశాలల వార్షికోత్సవ వేడుకల్లో గౌరవ భూపాలపల్లి శాసన సభ్యులు శ్రీ గండ్ర సత్యనారాయణ రావు గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు ఎమ్మెల్యే గారికి ఘన స్వాగతం పలికారు. విద్యార్థుల నృత్యాలు, కోలాటాలు చాలా ఆకర్షించాయి. ఎమ్మెల్యే గారు జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ ప్రతీ ఏడాది పాఠశాలల్లో నిర్వహించే వార్షికోత్సవాలు బడి పట్ల విద్యార్థుల్లో నమ్మకం, విశ్వాసాన్ని నింపుతాయన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ఉపాధ్యాయుల కృషి, తల్లిదండ్రులతోడ్పాటు ఉంటే అద్భుతాలను సృష్టిస్తారన్నారు. తల్లిదండ్రులు పిల్లలకు ప్రతీ రోజు కొంత సమయం కేటాయించి, వారితో విద్యాపరమైన సామాజిక అంశాలపై చర్చించడం ద్వారా వారిలో భయం పోతోందన్నారు. చదవుతో పాటు ఆటపాటలు కూడా చాలా అవసరం అన్నారు. నేటి బాలలే రేపటి పౌరులు అన్నారు. ప్రతి విద్యార్థి తమ లక్ష్యాలను ఎంచుకొని ఉన్నతమైన స్థానంలో ఉండాలని కోరారు. విద్యార్థుల కళా ప్రదర్శన అద్భుతంగా ఉందని అన్నారు. చెల్పూర్ పాఠశాలలో వాష్ రూమ్స్ పాఠశాల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తాను అన్నారు. పాఠశాల కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులకు టెంకాయ కొట్టి ఇట్టి నిర్మాణ పనులను ప్రారంభించాలని చెప్పారు. ఘనపూర్ మండలం మోడల్ పాఠశాలలో డైనింగ్ హాల్, సైన్స్ ల్యాబ్ ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం పోటీ పరీక్షలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు ఉపాధ్యాయులను శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ శ్రీమతి విజయలక్ష్మి జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్ మండల ఎంపిడిఓ భాస్కర్ ఉపాధ్యాయులు , విద్యార్థులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.




# డ్రగ్స్ వాడకం వల్ల ఒక తరాన్ని కోల్పోతున్నాం

**- డాక్టర్ పి సుధాకర్**

**భీమదేవరపల్లి ఏప్రిల్ 22 ప్రజా జ్యోతి**

డ్రగ్స్ నిర్మూలన పోరు యాత్ర రెండో రోజు కొనసాగింది .యాత్రలో భాగంగా ఉదయం 8 గంటలకు మంగళపల్లి గ్రామంలో ప్రారంభమై గొల్లపల్లి, గట్లనర్సింగపూర్,ముస్తాపూర్ గ్రామంలో జేఏసీ ప్రతినిధులు , మహిళా సంఘాల ప్రతినిధులు విస్తృతంగా పర్యటించినారు. ప్రతి గ్రామంలో మహిళలను యువతను సమీకరించి డ్రగ్ సేవించడం ద్వారా లోన్ యాప్స్ ద్వారా అప్పులు చేసి ఆన్లైన్ బెట్టింగ్లో లక్షలాది రూపాయలు నష్టపోయి ,ఆన్లైన్ గేమ్స్ ద్వారా నష్టపోయి కుటుంబాలు అనేక రకాలుగా బజారు పాలవుతున్నాయని తెలియజేసినారు. ము స్తాఫాపూర్ గ్రామంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న డాక్టర్ టి. సుధాకర్ మాట్లాడుతూ డ్రగ్స్ వివిధ రూపాల్లో అనగా చాక్లెట్స్,ఐస్ క్రీమ్,పౌడర్ ,సిగరెట్ ,సిరంజి ఇలాంటివి గ్రామ గ్రామాన దొరకడం వలన పాఠశాల విద్యార్థుల నుండి యువతి యువకులు విచ్చలవిడిగా వాడుతుండటం వల్ల కొద్ది నెలల్లోనే వివిధ అనారోగ్యలపాలై హాస్పిటల్స్ కు వస్తున్నారు. కొందరిని బ్రతికించలేని పరిస్థితులలో అవయవాలు అన్ని దెబ్బతింటున్నాయి అని అన్నారు అంతే కాకుండా గంజాయి లాంటివి వాడటం వల్ల మెదడుపై తీవ్ర ప్రభావం చూపి ఏం చేస్తున్నారో తెలియని మత్తులోకి దిగజారి తల్లిదండ్రుల పట్ల,తోటి అక్క చెల్లెళ్ల పట్ల వావివరుసలు లేకుండా ప్రవర్తిస్తూ అత్యాచారాలు చేస్తున్నటువంటి సంఘటనలు చూస్తున్నాం అని అన్నారు .లోన్ యాప్స్,ఆన్లైన్ గేమ్స్,బెట్టింగ్స్ వాటిలో పాల్గొని అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారు .గ్రామాలలో విద్యార్థి యువత ఈ విధంగా బానిసలై అర్థాంతరంగా తనవులు చాలుస్తున్నారు .అంటే ఒక భవిష్యత్తు తరం లేకుండా పోయే ప్రమాదం ఏర్పడింది. అందువల్ల తల్లులే ప్రధాన భూమిక వహించి పిల్లలను రక్షించుకోవాలని కోరారు. యాత్రలో కవ్వా లక్ష్మారెడ్డి, ఏపీఎం దేవానందం,డ్యాగాల సారయ్య, మేకల వీరన్న యాదవ్,చెప్యాల ప్రకాష్,ఇల్లందుల లక్ష్మణ్,ఎదులపురం తిరుపతి ,గాండ్ల పద్మ,కోడూరు శ్రీదేవి,దండి లక్ష్మి, మాట్ల వెంకటస్వామి,పెట్టం కుమారస్వామి, రేణిగుంట బిక్షపతి,ఉప్పుల కుమారస్వామి, వేముల జగదీష్, మాడుగుల ఈశ్వరయ్య, మంగ రామచంద్రం, సిసి మాడుగుల నాగమణి, బొల్లంపల్లి మమత,ఎర్ర కార్తీక్ పాల్గొన్నారు.



# అదృశ్యమైన సాయి ప్రకాష్ దారుణ హత్య

**- చంపి బావిలో పడేసిన హంతకులు**

**- మిస్టరీ కేసును ఛేదించిన పోలీసులు**





**వెంకటాపురం,ఏప్రిల్ 22 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో అమానవీయ సంఘటన చోటుచేసుకుంది. వారం రోజుల క్రితం అదృశ్యమైన యువకుడు చివరకు శవమై తేలాడు. దగ్గర బంధువైన మహిళతో వెంకటాపురం ఠాణలో పనిచేసిన ఓ కానిస్టేబుల్ కు ఉన్న అక్రమ సంబంధాన్ని బయటపెట్టి పోలీస్ ఉన్నతాధికారుల చేత సస్పెండ్ చేయించిన ఉదంతాన్ని మనసులో పెట్టుకొని కొంత కాలంగా ఆధను కోసం వేచిచూస్తూ చివరకు అంతమందించారు. వివరాల్లోకి వెళితే మండల కేంద్రానికి చెందిన చిడెం సాయిప్రకాష్ (30)అతి చిన్న వయసులోనే చేయూత స్వచ్ఛంద సేవా సంస్థను స్థాపించి విస్తృతమైన సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాడు. కుటుంబ పోషణ కోసం కారును అద్దెకు తిప్పుతుంటాడు. ఈ క్రమంలో ఈనెల 15న కానిస్టేబుల్ శ్రీనివాస్ తో గతంలో అక్రమ సంబంధం ఉన్న నిర్మల,ఆమె కుటుంబ సభ్యులను హనుమకొండ లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తీసుకువెళ్లిన క్రమంలో సాయి ప్రకాష్ పిన్ని నిర్మల కానిస్టేబుల్ శ్రీనివాస్ కు ఫోన్ చేసి సాయి మాతో వరంగల్ కు వచ్చాడు వీలుంటే ఏదైనా చేయొచ్చు అని సమాచారం ఇవ్వడంతో కానిస్టేబుల్ వరంగల్ లో ఉన్న తన స్నేహితులకు ఒక వ్యక్తిని హత్య చేయాలని తెలిపి వారందరూ కలిసి సాయి కోసం మాట వేశారు. సాయి హాస్పిటల్ నుండి తిరిగి వస్తున్న క్రమంలో కిడ్నాప్ చేసి హసన్పర్తి లోని నిర్మానుష ప్రాంతానికి తీసుకువెళ్లి కొట్టి మెడకు టవల్ చుట్టి ఊపిరాడకుండా చేసి హత్య చేశారు. అనంతరం సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ కమిషనరేట్ పరిధిలోని జిల్లేడు గడ్డ అనే గ్రామంలోని వ్యవసాయ బావిలో శవాన్ని పడేసి వెళ్లిపోయారు. ఈనెల 18న సాయి ప్రకాష్ కుటుంబ సభ్యులు హనుమకొండ పోలీస్ స్టేషన్లో మిస్సింగ్ కేసు నమోదు చేశారు. దర్యాప్తు మొదలుపెట్టిన పోలీసులు రెండు మూడు బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టారు. సాయి ప్రకాష్ కుటుంబ సభ్యులు,బంధువులు పలుచోట్ల సాయి ఆచూకీ కోసం గాలించారు. పోలీసులను తప్పుదోవ పట్టించడానికి హంతకులు సెల్ ఫోను పాలకొల్లు-నర్సాపూర్ రైల్లో పడేశారు. సాయి ప్రకాష్ పిన్ని నిర్మల,కానిస్టేబుల్ కు ఉన్న అక్రమ సంబంధం గొడవవల్ల కానిస్టేబుల్ పై అనుమానం ఉందని కుటుంబ సభ్యులు తెలపడంతో హనుమకొండ పోలీసులు కానిస్టేబుల్ శ్రీనివాసును పిలిసి విచారిస్తున్న క్రమంలో సాయి ప్రకాష్ ను మేమే చంపి హుస్నాబాద్ వ్యవసాయ బావిలో పడేసామని చెప్పడం జరిగింది. సాయిని చంపేశారన్న వార్త తెలియగానే అతని సొంత గ్రామమైన వెంకటాపురం లో విషాదఛాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యులు,చుట్టాలు ,బంధువులు, స్నేహితులు కన్నీరు మున్నేరుగా విలపించారు. దీనంతటకీ కారణం సాయి ప్రకాశ్ పిన్ని నిర్మల అని తెలిసి ఆమె ఇంటి చుట్టుపక్కల వాళ్లు సాయి కుటుంబీకులు ఆ మహిళను చెప్పులతో చితకబాది ఈడ్చుకుంటూ పోలీస్ స్టేషన్లో అప్పగించారు. సాయి ప్రకాష్ అంత్యక్రియలు బుధవారం మధ్యాహ్నం ఒంటిగంట ప్రాంతంలో జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు. చుట్టాలు,బంధువులు, స్నేహితులు,అభివ ానులు,గ్రామస్తులు కడసారి సాయి మృతదేహాన్ని చూడడానికి అధిక సంఖ్యలో పాల్గొనే అవకాశం ఉందని తెలిసింది. స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేసి పదిమందికి సాయం చేసే గుణం ఉన్న సాయి ప్రకాష్ అకాల మరణానికి మండలంలోని వ్యాపారస్తులు స్వచ్ఛందంగా దుకాణాలన్నీ మూసివేశారు. మంచి మనసున్న సాయి ప్రకాష్ ను హత్య చేసిన హంతకులను న్యాయస్థానం కఠినంగా శిక్షించాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు.

# ఇంటర్ ఫలితాల్లో కొడకండ్ల గురుకుల విద్యార్థినిల సత్తా

**జిల్లా ప్రథమ స్థానంలో కొడకండ్ల గురుకుల విద్యార్థినిలు**

**జనగామ (కొడకండ్ల) : ఏప్రిల్ 22 (ప్రజాజ్యోతి) :** మంగళవారం ప్రకటించిన ఇంటర్ ఫలితాల్లో మండల కేంద్రంలోని టిజిఆర్ఎస్, జేసి బాలికల గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థినిలు తమ ఫలితాలతో సత్తా చాటారు. ఎంపీసీ ద్వితీయ సంవత్సరంలో 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. జె. పల్లవి 993/1000, సి. హెచ్. స్పందన 992/1000 సాధించి సత్తా చాటారు. బైపిసి ద్వితీయ సంవత్సరంలో 100 శాతం ఉత్తీర్ణతతో వి. రుచిత 990/1000, నర్మెట అశ్విత 989/1000,ఎస్. మహాలక్ష్మి 989/1000 సాధించారు. ఎంపీసీ ప్రథమ సంవత్సరంలో 100 శాతం ఉత్తీర్ణతతో పి.స్వాతి 468/470, పి. అక్షయ 467/470, కే. యామిని 467/470, జే. అక్షర 467/470, డి. అన్వావి 467/470, బి. చాతుర్య 467/470, ఎస్. సోనాలిక 467/470, సి హెచ్. కావ్య 467 470 సాధించి సత్తా చాటారు. బైపిసి ప్రథమ సంవత్సరంలో 98 శాతం ఉత్తీర్ణతతో బి .పావని 438/440, ఎస్. అలేఖ్య 437/440, ఎం. సింధు 437/440, బి. శివాని 437/440, పి. లిఖిత 437/440 మార్కులతో సత్తా చాటారు. విద్యార్థినిలు ఇంతటి అద్భుత విజయం సాధించడం చాలా సంతోషంగా ఉందని కళాశాల ప్రిన్సిపల్ తమ్మి దిలీప్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. ఈ విజయానికి సహకరించిన అధ్యాపకులకు, తల్లిదండ్రులకు ,శ్రేయోభిలాషులకు, ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

# కళ్యాణలక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ



**మంగపేట ఏప్రిల్ 22 ప్రజాజ్యోతి:** మండల కేంద్రంలోని రైతు వేదిక నందు పలు గ్రామాలకు చెందిన 33 మంది లబ్ధిదారులకు మంజూరైన కళ్యాణలక్ష్మి, షాది ముబారక్ చెక్కులను మంగళవారం రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి స్త్రీ, శిశు సంక్షేమశాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ తోట రవీందర్, మండల అభివృద్ధి అధికారి బద్రు నాయక్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్, మండల అధ్యక్షులు మైల జయరాం రెడ్డి, జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు, మండల సీనియర్ నాయకులు, అన్ని అనుబంధ సంఘాల నాయకులు,పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ సంబరాలు



**కొడకండ్ల రూరల్, ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి) :** మండలంలోని పెద్దబాయి తండా గ్రామంలో ఉన్న అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్షం, ఈసీసీఈ డే, మరియు గ్రాడ్యుయేషన్ డేలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అంగన్వాడి సూపర్వైజర్ ఝాన్సీ రాణి, స్కూల్ హెచ్ఎం రమేష్, కార్యదర్శి రమేష్, డాక్టర్ రేవతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఝాన్సీ రాణి మాట్లాడుతూ.. పిల్లల పోషణ గురించి అవగాహన, బాల్య విద్యా మరియు సంరక్షణ గురించి అవగాహన కల్పించమని అన్నారు. పిల్లలకు సర్టిఫికెట్లు బహుమతులు ఇవ్వడం మరియు తల్లిదండ్రులకు పిల్లల అభివృద్ధి గురించి వివరించడం జరిగిందని ఝాన్సీ రాణి అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ఉపేంద్ర ,సునీత ,వినోద, రజిత, ఆయాలు, ఏఎన్ఎం విజయ, శోభ, తో పాటు పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో బాలికలదే పైచేయి



**మహాముత్తారం,ఏప్రిల్ 22. ప్రజాజ్యోతి** మంగళవారం వెలువడిన ఇంటర్ ఫలితాల్లో దొబ్బలపాడు మోడల్ స్కూల్ కాలేజీ విద్యార్థి మహేశ్వరి (సి ఈ సి)ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 500 మార్కులకు గాను 379 మార్కులు సాధించి మొదటి ర్యాంక్ సాధించింది. ద్వితీయ సంవత్సరంలో శ్రావ్య (ఎంపిసి) 1000 మార్కులకు గాను 816 రుచిత (బైపిసి) 100 మార్కులకు గాను 816 సాధించి మొదటి ర్యాంక్ సాధించారు. ప్రథమ సంవత్సరంలో బన్నీ(ఎంపీసి) 372 సాయిలోహిత(ఎంపీసీ )361 మార్కులతో ద్వితీయ తృతీయ ర్యాంకులు సాధించారు. ద్వితీయ సంవత్సరంలో కీర్తన(బైపీసి) 778 మార్కులు సాధించి ద్వితీయ స్థానం సాధించింది. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ రవి ఉపాధ్యాయ బృందం తలిదండ్రులు అభినందించారు.

# విద్యార్థులు నైతిక మార్పుతో క్రమశిక్షణలు పాటించాలి

**- డి ఆర్ డి ఓ వసంత**

**పాలకుర్తి ఏప్రిల్23/ప్రజా జ్యోతి**

విద్యార్థులు నైతిక మార్పుతో క్రమశిక్షణ పాటించాలని జిల్లా డి ఆర్ డి ఓ పిడి, మండల స్పెషల్ ఆఫీసర్ ఎం వసంత తెలిపారు. మండల కేంద్రంలోని పి ఎం శ్రీ జెడ్పిహెచఎస్ పాఠశాలలో నిర్వహించిన వార్షికోత్సవం (స్కూల్ అన్యువల్ డే) కు ముఖ్యఅతిథిగా వసంత పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులకు మార్గ నిర్దేశణము చేశారు. విద్యార్థు లలో సృజనాత్మక నికి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో అన్ని సౌకర్యాలు ప్రభుత్వం కల్పిస్తుందని విద్యార్థుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాములు, మండల విద్యాధికారి పోతుగంటి నరసయ్య,ప్రధానోపాధ్యాయులు పాయం శోభారాణి, మార్గం లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు విద్యార్థులు ప్రతి నిధులు, యువజన సంఘాల ప్రతి నిధులు. గ్రామైక్య సంఘాల మహిళా గ్రూపు ప్రతినిధులు పాల్గొన్నారు..



# ఇంటర్ పరీక్ష ఫలితాలలో ప్రభుత్వ జూనియర్ కళాశాల,కేజీబీవీ విద్యార్థుల హవా









**వాజేడు, ఏప్రిల్ 22, ప్రజాజ్యోతి:** మంగళవారం వెలువడిన తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డ్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాలలో వాజేడు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, కేజీబీవీ కళాశాలల విద్యార్థులు విజయ దుందుభి మోగించి హవా చాటారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో 983/1000 మార్కులతో ఉత్తీర్ణత సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది. అదేవిధంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం 18/37 మంది విద్యార్థులు 49% తో ఉత్తీర్ణత సాధించగా, ద్వితీయ సంవత్సరం 67/92 మంది విద్యార్థులు 73% తో ఉత్తీర్ణత సాధించారు. అలాగే కేజీబీవీ కళాశాలలో ఒకేషనల్ ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపిహెచ్ డబ్ల్యు విభాగంలో కె.సంకీర్తన కు 950/1000 మార్కులు రాగా, మొదటి సంవత్సరం ఎంపిహెచ్ డబ్ల్యు విభాగంలో జె.రమ్య కు 471/500 మార్కులను సాధించి ప్రథమ స్థానంలో నిలిచారు. అదేవిధంగా ద్వితీయ సంవత్సరం ఎంపీహెచ్ డబ్ల్యూ విభాగం ఫలితాలలో ఎల్.నంధిని 930/1000, టి.శివ కుమారి 922, వి.అమూల్య 912, ఆర్. హైమ 911 మార్కులతో ఉత్తమ మార్కులను సాధించారు. మొదటి సంవత్సరం ఒకేషనల్ ఇంటర్మీడి యట్ ఎంపిహెచ్ డబ్ల్యువిభాగంలో వి. శ్రీజ కు 468/500, బి.యమున 467, ఎం.స్వాతి 465, పి.స్పందన 454, టీ.స్పందన 446, ఏ.అస్మిత 435, జి.స్పందన 424 మార్కులతో ఉత్తమ మార్కులను సాధించారు. ఒకేషనల్ ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎంపిహెచ్ డబ్ల్యువిభాగంలో 12/15 తో 80% ఫలితాలు రాగా, ఎంపీహెచ్ డబ్ల్యూ ద్వితీయ సంవత్సరం విభాగంలో 17/17 తో 100% ఫలితాలను సాధించారు. అలాగే ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం సీఈసీ విభాగంలో 4/8 తో 50% ఫలితాలు రాగా, ద్వితీయ సంవత్సరం సిఈసి విభాగంలో 7/9 ఉత్తీర్ణతతో 77% ఫలితాలను సాధించారు. మొదటి సంవత్సరం 8 మంది విద్యార్థులు 450 మార్కులకు పైన సాధించగా, ద్వితీయ సంవత్సరం 5గురు విద్యార్థులు 900 మార్కులకు పైగా ఉత్తీర్ణత పొంది అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను ఆయా కళాశాలల ప్రిన్సిపాల్ లు, అధ్యాపక బృందం అభినందించారు. 35

## మానవ మనుగడకు భూమియే జీవనాధారం పర్యావరణ వేత్త రాజశేఖర్



**నర్సంపేట, ప్రజాజ్యోతి**

రాజుపేట గ్రామ బాయ్స్ హైస్కూల్లో 'ఎర్త్‌బి డే ' సందర్భంగా ,ప్రధానోపాధ్యాయులుబిమంగ్యా నాయక్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పర్యావరణవేత్త ఉత్తమ సామాజిక సేవ అవార్డు గ్రహీత ఎర్రబోయిన రాజశేఖర్, హెడ్మాస్టర్ మంగ్య నాయక్ మాట్లాడుతూ..సమస్త జీవకోటి భారాన్ని మోసేది భూమి అనేది మనకు తెలిసిందే అని అన్నారు భూమిని రక్షించడానికి మనం తీసుకోవాల్సిన చర్యల్లో భాగంగా పెరుగుతున్న భూతాపం, మానవ మనుగడ, పెరుగుతున్న వాతావరణ కాలుష్యాన్ని నివారించడానికి భూమిపై నివాసం ఏర్పాటు చేసుకొని జీవిస్తున్న సమస్త మానవాళికి భూమిని రక్షించవలసిన బాధ్యత అందరిపై ఉందన్నారు. భూమిపై ఎండ తీవ్రత పడకుండా ఉండటానికిబి మొక్కలు నాటడం,కాలుష్యాన్ని నియంత్రించడం, ప్లాస్టిక్ ను అరికట్టి మానవ మనుగడకు ఎలాంటి ముప్పు ఉండకుండా ప్రతి ఒక్కరూ భాధ్యత తో చర్యలు తీసుకోవాలని అన్నారు. ఉపాధ్యాయులు సమ్మెట సురేష్, భిక్షపతి,నళిని,వీరన్న, సురేందర్, స్వచ్ఛందసంస్థ ప్రతినిధి బెజ్జంకి ప్రభాకర్ లుపాల్గొన్నారు. 30

## ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన హనుమాన్ భక్తులు



**పాలకుర్తి ఏప్రిల్23/ప్రజా జ్యోతి**

మండలంలోని హనుమాన్ దీక్షలో ఉన్న భక్తులు దేవరపుల మండలంలోని రామ చంద్రాపురం గ్రామంలోని హనుమాన్ దేవస్థానంలో గురు స్వామి దేవసాని రాంబాబు ఆధ్వర్యంలో మంగళవారం స్వామి వారికి చందనం వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేక పూజల్లో పాల్గొన్న హనుమాన్ స్వాములు సామరాంరెడ్డి,గుడ్ల రాజు,రాపోలురాము,నరబోయిన రమేష్,జీడీమహేష్, నిరంజన్,మామిండ్ల వీరస్వామి, దుంపల రామూర్తి,ఉదయ్ కుమార్,కొమ్ము రాము,పుట్ట సంపత్ వసూరి యశ్వంత్, నంద్యాల హేమంత్,వెంకట్రావ్ స్వాములు పాల్గొన్నారు. 31

## త్వరగా కోలుకొని..ప్రజాక్షేత్రంలోకి రావాలి

**-జర్నలిస్ట్ జిన్నలచ్చయ్యను పరామర్శించిన సిపిఐ(ఎం) నేతలు...**



**మరిపెడ,ఏప్రిల్22(ప్రజాజ్యోతి)**

సీనియర్ పాత్రికేయులు సామాజిక ఉద్యమకారు జిన్న లచ్చయ్య ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదంలో గాయపడగ వారు త్వరగా కోలుకొని ప్రజాక్షేత్రంలోకి రావాలని సిపిఐ(ఎం)నేతలు ఆకాంక్షించారు. మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం అబ్బాయి పాలెంలో విశ్రాంతి తీసుకుంటున్న బృందం సభ్యులు పరామర్శించారు. మహబూబాద్ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్, సిపిఐ(ఎం)జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సుర్నపు సోమయ్య, గునిగంటి రాజన్న,అలవాల వీరయ్య, ఆకుల రాజు,మండల కార్యదర్శి గుండ గాని మధుసూదన్,భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు)జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దుండి వీరన్న, వలస కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు బొడ్డు వెంకన్న, సిపిఐ (ఎం) మండల నాయకులు బాణాల రాజన్న,పట్టణ నాయకులు పాల్వాయి దుర్గయ్య, ఉన్నారు.

# విజ్ డమ్ హైస్కూల్ లో ప్రపంచ ధరిత్రీ దినోత్సవ వేడుకలు



**నర్సంపేట,ఏప్రిల్22,ప్రజాజ్యోతి**

ప్రపంచ ధరిత్రీ దినోత్సవ సందర్భంగా వేడుకలు విజ్ డమ్ హైస్కూల్ లో ఘనంగా జరిగాయని పాఠశాల డైరెక్టర్ ప్రిన్సిపాల్ జావేద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమ ంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎన్సీఈఆర్టీ సౌత్ ఇండియా కోఆర్డినేటర్, ఎన్సీఈఆర్టీ మెంబర్ డాక్టర్ సీఏ ప్రసాద్, బాలలనుద్దేశించి మాట్లాడుతూ నేల తల్లికి జ్వరం వచ్చిందని, దీన్ని తగ్గించాలంటే విరివిగా మొక్కలను నాటి, వాటి పరిరక్షణకు మనమంతా నడుంబిగించాలని లేనియెడల మన మనుగడే ప్రశ్నార్థకమవుతుందని, ప్రస్తుతం భూమి పరిరక్షణ కోసం ప్రత్యేకంగా చర్యలు తీసుకోకపోయినా పర్వాలేదు కానీ హాని కలిగించ కుండా ఉంటే చాలు అని, అందుకోసం అవగాహన అవసరమని పర్యావరణం, వాతావరణం తో పాటు పరిరక్షణపై అవగాహన కోసం ప్రత్యేక కార్యక్రమాలు అవసరమవుతున్నాయని, ఈ క్రమంలోంచి వచ్చిందే ప్రపంచ ధరిత్రిదినోత్సవమని,1970 నుంచి ప్రారంభమైన ఈ దినోత్సవాన్ని ప్రపంచవ్యాప్తంగా 190 కంటే ఎక్కువ దేశాల్లో ఏప్రిల్ 22న ధరిత్రి దినోత్సవం గా జరుపుకుంటున్నాయి. భూగోళంపై మానవ ప్రభావాన్ని తెలియజేయడం, అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ప్రతి ఏటా నిర్వహిస్తున్నారని, పెరుగుతున్న భూతాపం, వాతావరణ కాలుష్యం పర్యావరణ పరిరక్షణ విషయమై ప్రజల్లో అవగాహన పెంచి అంతరించి పోతున్న జీవజాతులను కాపాడుకోవడమే దీని ముఖ్య ఉద్దేశ్యం అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో అతిథిగా పాల్గొన్న వినియోగదారుల మండలి జిల్లా అధ్యక్షులు గిరగాని సుదర్శన్ గౌడ్ మాట్లాడుతూ 2009 నుంచి ఐక్యరాజ్యసమితి ఈరోజు ఇంటర్నేషనల్ మదర్ ఎర్త్ డే గా ప్రకటించిందని, భూమితో మానవాళికి ఉన్న సంబంధాన్ని తెలియజేస్తూ పలు కార్యక్రమాలు నిర్వహించడం దీని ముఖ్య ఉద్దేశ్యమని ఈ ధరిత్రి దినోత్సవం లో భాగంగా మనమందరం ప్లాస్టిక్ ను పూర్తిగా నిషేధించాలని, ప్రతి నీటి బొట్టును ఒడిసి పట్టాలని, నీటి వృధాను అరికట్టాలని, వీలైనన్ని మొక్కలు నాటాలని, ప్రతి విద్యార్థి తమ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మొక్కలు నాటడంతో పాటు, దానిని పరిరక్షించాలని వారు తెలిపారు. పాఠశాల డైరెక్టర్ జావేద్ మాట్లాడుతూ ప్రతీ ఏడాది మనం మండుతున్న ఎండలు చూస్తూనే ఉన్నామని గత కొన్నేళ్లుగా పెరుగుతున్న కాలుష్యమే ప్రధాన కారణమని, వాతావ రణ కాలుష్యం వల్ల ఓజోన్ పొర దెబ్బతిందని, అదేవిధంగా అడవులు తగ్గిపోతున్నాయని, వేడి పెరగడం వల్ల హిమాల యాల్లో ఉన్న మంచు కరిగిపో తుందని, భూమి ఉమ్మడి ఆస్తి కాబట్టి దీన్ని రక్షించు కోవడానికి మనమందరం గట్టి ప్రయత్నం చేయాలని వారు తెలిపారు. స్వయంకృషి స్వచ్ఛంద సేవా సంస్థ కోఆర్డినేటర్ బెజ్జంకి ప్రభాకర్ గారు మాట్లాడుతూ మనకున్న సమాచారం మేరకు భూమిపై మాత్రమే జీవరాశి మనుగడ సాగించడానికి అవకాశం ఉందని, ఇతర గ్రహాలపై ఇందుకు అనుకూలమైన వాతావరణం ఉందో లేదోనని శాస్త్రవేత్తలు పరిశోధనలు చేస్తున్నారని, సమస్త జీవకోటి భారాన్ని మోసేది భూమి అని దీని పరిరక్షణ కోసం విద్యార్థులతో పాటు మనమందరం కృషి చేయాలని తెలిపారు. తదనంతరం అకాడమిక్ అడ్వైజర్ నాజియా ఇక్బాల్, వైస్ ప్రిన్సిపాల్ ప్రకాష్ గార్లు విద్యార్థినీ విద్యార్థులతో, ఉపాధ్యాయులతో భూ పరిరక్షణ కోసం ప్రతిజ్ఞ చేయించారు. రఘుపతి రెడ్డి, హారిక, సుకన్య, అరుణ, రమ్య, ఆంజనేయులు, సుహాసిని లతోపాటు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. 28

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తా

**- అర్హులైన జర్నలిస్టులకు డబుల్ బెడ్రూమ్ ఇండ్లు ఇవ్వాలి**

**- ఐకమత్యంగా పోరాడి హక్కులను సాధించు కోవాలి**

**- మాజీ మంత్రివర్యులు, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య**



**వరంగల్ సిటీ, ఏప్రిల్ 22(ప్రజాజ్యోతి):**

వరంగల్ తూర్పు నియోజకవర్గ పరిధిలో అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులకు డబుల్ బెడ్రూమ్ అందేలా కృషి చేస్తాననని మాజీ మంత్రివర్యులు, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య అన్నారు. మంగళవారం తూర్పు నియోజకవర్గం వర్కింగ్ జర్నలిస్టులు తమ హక్కుల కోసం గత తొమ్మిది రోజులుగా చేస్తున్న దీక్ష శిబిరాన్ని ఎమ్మెల్సీ సారయ్య సందర్శిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ సారయ్యకు తూర్పు వర్కింగ్ జర్నలిస్టుల జాబితాతో కూడిన వినతిపత్రంను అందజేశారు. అనంతరం వరంగల్ జిల్లా కలెక్టర్ ను కలిసి డబుల్ బెడ్రూమ్స్ సమస్యతో పాటు ఇతర సమస్యలపై వివరించారు. ఈ సందర్భంగా జర్నలిస్టు నాయకులు మాట్లాడుతూ డబల్ బెడ్రూమ్స్ విషయంలో ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి తో స్వయంగా ఫోన్లో మాట్లాడినట్టు తెలిపారు. ప్రభుత్వ ంతో మాట్లాడి వీలైనంత త్వరగా అర్హులైన జర్నలిస్టు లకు డబ్బులు వచ్చేలా కృషి చేస్తానని అప్పటివరకు సమయమనం పాటించాలని సూచించారు. డబుల్ బెడ్రూమ్స్ విషయంలో స్పష్టత వచ్చే వరకు నిరాహార దీక్షలతో పాటు పలు రకాల నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని జర్నలిస్ట్ నేతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్లకు అతీతంగా వరంగల్ తూర్పు జర్నలిస్టులు పాల్గొన్నారు. 34

## ఫలించిన ఎమ్మెల్యేకడియం కృషి

**-బొమ్మకూర్ ఎడమ కాల్వకు మోక్షం -రైతులను ఒప్పించి పనులు ప్రారంబం**



**రఘునాథపల్లి, ఏప్రిల్ 22( ప్రజాజ్యోతి)**

స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోని రైతాంగానికి సాగునీరు అందించేందుకు స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రత్యేక కృషి చేయడం జరుగుతుంది. రఘునాథపల్లి మండలంలోని మంగళిబండతండా, ఇతర గ్రామాల రైతులకు సాగునీరు అందించేందుకు బొమ్మకూర్ రిజర్వాయర్ నుండి ఎడమ కాలువకు భూసేకరణకు ఇబ్బందిగా మారడంతో జిల్లా అధికారులతో పలుమార్లు ఎమ్మెల్యే కడియం శ్రీహరి సవి – లక్ష నిర్వహించారు. ఎమ్మెల్యే కడియం ఆదేశాల మేరకు మంగళవారం మండలంలోని మేకలగట్టు గ్రామపంచాయతీ శివారులోని కాలువ పనులకు రైతులతో మాట్లాడి ఒప్పించి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ మారుజోడు రాంబాబు, భూసే కరణ ప్రత్యేక అధికారి సువాసిని. జనగామ ఆర్డీవో' కే గోపిరామ్, తహసిల్దార్ ఎండి మోసిన్ ముస్తభా, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు.. లింగాల జగదీష్ చందర్ రెడ్డి. ఈ ఈ మంగి లాల్, డిఈ శ్రవణ్ కుమార్, ఏఈ సుకన్య, రూరల్ సీఐ ఎడవెల్లి శ్రీనివాసరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోళ్ల రవి గౌడ్, కొంకీస్ ప్రకాష్ రెడ్డి, బాల్ రెడ్డి , రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల సత్తా

**కొడకండ్ల రూరల్, ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి):**

ఇంటర్మీడియట్ ఫలితాల్లో మహాత్మా జ్యోతిరావు పూలే బాలికల కళాశాల సత్తా చాటింది. ప్రవేట్ పాఠశాలకు దీటుగా ఉత్తమ మార్కులతో ఔరా అనిపిస్తున్నారు. మంగళ వారం రాష్ట్ర ఇంటర్ బోర్డు విడుదల చేసిన ఫలితాల్లో మండలంలోని మొండ్రాయి గిర్ని తండా గ్రామంలో ఉన్న మహాత్మా జ్యోతిరావు పూలే బాలికల కళాశాల లో బాలికలు అత్యున్నత మార్కులతో కాలేజీ టాపర్ గా నిలిచారు. ఇంటర్ మొదటి సంవత్సరం ఫలితాల్లో 85 శాతం,రెండో సంవత్సరం ఫలితాల్లో 85 శాతం సాధిం చారని కళాశాల ప్రిన్సిపాల్ అన్నారు. మొదటి సంవత్సరం ఎంపీసీ విద్యార్థులు 470 మార్కులకు గాను అంజలి- 464, వర్షిత- 464, దేవేంద్ర- 463 ,మమత- 463 మార్కులు సాధించగా సీఈసీ లో అక్షయ - 455 మార్కులు వచ్చాయి. అలాగే ఇంటర్మీడియట్ రెండో సంవత్సరం ఫలితాల్లో 1000 మార్కుల కు గానో ఎంపీసీ విద్యార్థులైన గాయత్రి- 968 ,రుచిత- 951 మార్కులు రాగా బైపిసి లో దివ్య - 947 , వచ్చాయి సీఈసీ లో శృతి - 954 మార్కులు సాధించగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కళాశాల సిబ్బంది అభినందించారు.

## నాణ్యత లేని అల్లం పేస్ట్ తయారీ కేంద్రంపై టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి

**- దాదాపు రూ. 1,24,500/- విలువ గల అల్లం వెల్లుల్లి పేస్ట్ స్వాధీనం**



**వరంగల్ సిటీ, ఏప్రిల్ 22 (ప్రజాజ్యోతి):** పాడైపోయిన, నాణ్యత లేని అల్లం వెల్లుల్లి ఉపయోగిస్తూ అల్లం వెల్లుల్లి పేస్ట్ తయారు చేస్తున్న తయారీ కేంద్రంపై టాస్క్‌ఫోర్స్ కొరడ ఝులిపించారు. వరంగల్ మహా నగరంలో ఎటువంటి ఆహార భద్రత నియమాలు పాటించకుండా, నాణ్యత లేని, ప్రాణాలకు హాని కలిగించే కుళ్ళిపోయిన అల్లం, వెల్లుల్లి ఉపయోగిస్తు పేస్ట్ తయారు చేస్తున్న వ్యాపారస్తుల పట్ల కఠినంగా వ్యవహరించాలనే గట్టి నిర్ణయంతో వరంగల్ పోలీసు కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు, టాస్క్‌ఫోర్స్ ఎ.సి.పి మధుసూదన్ ఆద్వర్యంలో టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ జీ బాబూలాల్ తన సిబ్బందితో వరంగల్ నగరంలోని కరీమాబాద్ లో గిర్మాజీపేట ప్రాంతానికి చెందిన ఆల్మిన్ అబ్బని(24) అనే వ్యక్తి నడుపుతున్న స్టార్ అల్లం వెల్లుల్లి పేస్టు తయారీ కేంద్రంపై ఫుడ్ సేఫ్టీ అధికారులతో సంయుక్తంగా దాడి చేసారు. నిషేధిత, ప్రాణాలకు హాని కలిగించే నాణ్యత లేని అల్లం వెల్లుల్లి ఉపయోగిస్తూ ఎటువంటి జాగ్రత్తలు తీసుకోకుండా అమ్మకానికి సిద్ధంగా ఉన్న సుమారుగా రూ. 1,24,500/- విలువ గల అల్లం వెల్లుల్లి పేస్ట్ స్వాధీనం చేసుకుని షాప్ ఓనర్ (నిందితుడు) అల్మిన్ ఆబ్బని (24) ని విచారణ నిమిత్తం ఫుడ్ సేఫ్టీ అధికార్లకు అప్పగించడం జరిగింది. ఇట్టి దాడిలో ఇన్స్పెక్టర్ పాల్గొన్న జీ బాబూలాల్, ఫుడ్ సేఫ్టీ అధికారులు మరియు టాస్క్ ఫోర్స్ సిబ్బందిలను టాస్కోఫోర్స్ ఎసిపి మధుసూదన్ అభినందించారు.

# భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా భూ భారతి

**భూ భారతిలో అధికారాల వికేంద్రీకరణ**
**నిర్ణీత గడువులోపు భూమి మ్యుటేషన్ దరఖాస్తుల పరిష్కారం**
**జియో మ్యాపింగ్ తో పక్కాగా భూమి హద్దుల నిర్ణయం**
**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



**జనగామ జిల్లా ప్రతినిధి : ఏప్రిల్ 22 (ప్రజాజ్యోతి) :** భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టంపై రైతులు సంపూర్ణ అవగాహన ఏర్పర్చుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సూచించారు. మంగళవారం, జిల్లాలోని నర్మెట మండలంలోని అమ్మాపూర్ రోడ్డులో గల కేఎస్ఆర్ గార్డెన్స్ లో, తరిగొప్పుల మండలంలోని రైతు వేదికలో భూ భారతి, ఆర్ఓఆర్ చట్టంపై అవగాహన సదస్సులను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యలను పరిష్కరించేందుకు గాను ప్రభుత్వం రూపొందించిన భూ భారతి (ఆర్ఓఆర్) చట్టం – 2025 జనవరిలో గెజిట్ రూపంలో వచ్చిందని, సమగ్ర అంశాలను పొందుపరుస్తూ ప్రభుత్వం ఏప్రిల్ 14న ఈ చట్టాన్ని ప్రవేశపెట్టిందని కలెక్టర్ వివరించారు. ఈ చట్టంలోని అంశాలపై గ్రామాల్లో విస్తృతంగా చర్చిస్తూ, తోటి రైతులకు కూడా అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. భూ సమస్యలు కలిగిన రైతులు ఏడాది కాలం లోపు భూ భారతి పోర్టల్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. భూ భారతి చట్టం ప్రకారం భూ సంబంధిత సమస్యలను నిర్దిష్ట గడువు లోపు పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ధరణిలో లేని రెండంచెల అప్పీల్ వ్యవస్థ ఈ భూ భారతి చట్టంలో ఉందని, అంతేకాకుండా ఈ చట్టంలో కొత్తగా ల్యాండ్ ట్రిబ్యునల్ కూడా అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. ధరణిలో రెవెన్యూ కోర్టులను తొలగించడం వల్ల భూ వివాదాల విషయంలో రైతులు సివిల్ కోర్టులను ఆశ్రయించాల్సి వచ్చేదని గుర్తు చేశారు. దీని వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుత భూ భారతి చట్టం ద్వారా రెవెన్యూ కోర్టులను పునరుద్ధరించిందని వెల్లడించారు. భూ సమస్యలను స్థానికంగానే పరిష్కరించుకునేందుకు తహసీల్దార్, రెవెన్యూ డివిజన్ అధికారికి, కలెక్టర్ కు అధికారాలు కల్పించారని తెలిపారు. ఆర్థిక స్థోమత లేని పేద రైతులకు ఉచిత న్యాయ సహాయం కూడా సమకూర్చడం జరుగుతుందని తెలిపారు. అలాగే ప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డులు తయారు చేసి, ప్రతి సంవత్సరం గ్రామాల్లో రికార్డులు ప్రదర్శించడం (డిస్ ప్లే) జరుగుతుందన్నారు. రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రస్తుతం ధరణిలో ఉన్న భూ రికార్డులు, భూ భారతి చట్టంలో కొనసాగుతాయని తెలిపారు. భూ హక్కుల రికార్డుల్లో సెక్షన్ – 4(4) కింద తప్పుల సవరణకు అర్హులైన వారు జిల్లాలో నూతన చట్టం అమల్లోకి వచ్చిన ఏడాదిలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పెండింగ్ లో ఉన్న సాధా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. అంతకుముందు భూ భారతి చట్టం ద్వారా రైతులకు చేకూరే ప్రయోజనాల గురించి కలెక్టర్ ఒక్కో అంశం వారీగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. సదస్సుకు వచ్చిన రైతులు, తమ సందేహాలను అడుగగా, వాటిని కలెక్టర్ నిశితంగా వివరించి, నివృత్తి చేశారు. ఈ అవగాహన సదస్సులో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, ఆర్డీఓ గోపీరామ్, తహసీల్దార్ లు మహిపాల్ రెడ్డి, రామానుజ చారి, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, అధిక సంఖ్యలో రైతులు, రైతు సంఘాల నాయకులు, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో షైన్ ప్రభంజనం




**హనుమకొండ జిల్లా ప్రతినిధి ,ఏప్రిల్ , 22(ప్రజాజ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం అధికారికంగా ఇంటర్మీడియట్ ఫలితాలను విడుదల చేయడంతో రాష్ట్రస్థాయిలో హనుమకొండ జిల్లా కేంద్రంలోని షైన్ జూనియర్ కళాశాల ఇంటర్మీడియట్ ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో ప్రభంజనం సృష్టించిందని కళాశాల చైర్మన్ మూగుల కుమార్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్మీడియట్ ఫలితాల్లో కార్పొరేట్ స్థాయికి దీటుగా విద్యను అందించడంతో అత్యుత్తమ ఫలితాలను మా విద్యార్థులు సాధించడం గర్వకారణం అన్నారు. ప్రభుత్వం ప్రకటించిన ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సర ఫలితాల్లో ఎంపీసీ గ్రూపులో డి అనువర్శిని – 992/1000,( 25 38 201 4 97 ),జి వికాస్ –9 91 /1000(25 38 20 32 73 ),భార్గవి వీరారెడ్డి– 991/1000( 25 38 20 25 72 ),ఎం వరుణ్ సందేశ్ –991/1000( 25 38 20 648 ),ఎం రక్షిత –990 /1000(25 38 20 25 83), బైపిసి గ్రూప్ లో డి ఇందు– 991 /1000(25 38 20 27 65), కే సహస్ర– 991/1000( 25 38 20 26 47 )వెంకట శివాని –989/1000( 25 38 20 27 31 ),ఎం రమ్య –989 1000(25 38 2 52 30 టీ హాసిని 987 /1000(25 38 20 52 07 )అలాగే ప్రథమ సంవత్సరం ఎంపీసీ గ్రూపులో ఎం దీక్షిత –468/470(25 38 1 0 51 80 ),కె యశస్విని కుమారి –467/470( 25 38 1 0 49 33 ),కే నిశాంత్ –467/470( 25 38 1 0 48 97 )తో 11 మంది విద్యార్థులకు 466 మార్కులు రాగా 23 మంది విద్యార్థులకు 465 మార్కులు సాధించారని అలాగే బైపిసి మొదటి సంవత్సరంలో అకీబ్ అలీ 437 /440(25 38 1 0 1 4 69)సిహెచ్ కీర్తన 436 /440(25 38 1 0 54 29 సిహెచ్ అజిత్ రెడ్డి 435 25 38 1 0 56 61 ),ఎండి సాదుద్దీన్ –435 440(25 38 1 0 1 4 4 4 )లతో రాష్ట్రస్థాయిలో అత్యధిక మార్కులు సాధించి అద్భుతమైన ప్రణాళికల ద్వారా ఫలితాలను సాధించుటలో ఆణిముత్యాలుగా తయారుచేసి రాష్ట్రస్థాయిలోనే అత్యుత్తమ ఫలితాలను అందించుటలో అగ్రగామిగా నిలిచిందని తెలిపారు. అనంతరం ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను ఘనంగా సన్మానించారు . ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ మూగుల రమ , షైన్ రెసిడెన్షియల్ స్కూల్ క్యాంపస్ డైరెక్టర్ జే శ్రీనివాస్ ,ఐఐటి కో–ఆర్డినేటర్ మూగుల రమేష్ యాదవ్, కళాశాల ప్రిన్సిపాల్ మారబోయిన రాజు గౌడ్ ,కే శ్రీనివాస్ ,సంధ్య ,ప్రశాంత్ ,అధ్యాపకులు ,విద్యార్థులు ,తదితరులు పాల్గొన్నారు.

